నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం | జనవరి 28, 2025 | www.navatelangana.com

రాఘవరెడ్డికి రవీందర్ పరామర్శ




నవతెలంగాణ-నకిరేకల్

ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న నకిరేకల్ పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నాల రాఘవ రెడ్డి ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పరామర్శించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, నాయకులు బీరవోలు ఉపేందర్ రెడ్డి, వంటేపాక నక్షత్, యూసుఫ్, చెనగాని రాజశేఖర్ గౌడ్, శ్రవణ్ రెడ్డి, అశోక రెడ్డి, హుస్సేన్ తదితరులు ఉన్నారు.

చలో నల్లగొండ ను జయప్రదం చేయండి

బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్



నవతెలంగాణ-మర్రిగూడ

నల్లగొండ పట్టణ కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద రైతుల పక్షాన నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు నేతృత్వంలో నిర్వహించబోయే మహాధర్నా ను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ పార్టీ శ్రేణులకు, రైతులకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని,ఎన్నికల్లో రైతు భరోసా ఏడాదికి 15000 ఇస్తానని హామీ ఇచ్చి12000 లకు కుదించి రైతులను మోసం చేసిందన్నారు.ఇస్తున్న సంక్షేమ పథకాలకు కూడా పలు షరతులు పెట్టి, లబ్ధిదారులను ప్రభుత్వం తగ్గించే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు.



పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయండి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఈనెల 29 నుండి ఫిబ్రవరి 22 వరకు, అలాగే మార్చి 5 నుండి మార్చి 25 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ప్రాక్టికల్, థియరీ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, థియరీ పరీక్షల నిర్వహణపై సోమవారం సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సంవత్సరం నిర్వహించనున్న ఇంటర్మీడియట్ రెగ్యులర్ ,ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షల సందర్భంగా ప్రతి ల్యాబ్ లో తప్పనిసరిగా 2 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు .ప్రభుత్వ కళాశాలలో నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు ల్యాబులలో ప్రభుత్వం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తుందని, ప్రైవేటు కళాశాలల్లో నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు ల్యాబులలో తప్పనిసరిగా యాజమాన్యాలు ఏర్పాటు చేయాలని ఒక వేళ లేనట్లయితే ఆ కళాశాలలకు ప్రాక్టికల్ ,థియరీ పరీక్షల కేంద్రాలను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈనెల 29న ఎథికల్, హ్యూమన్ వాల్యూస్ ఎగ్జామినేషన్ ,30న ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ ఎగ్జామినేషన్, ఈనెల 31 ఫిబ్రవరి1న ఇంగ్లీష్ ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ పరీక్షలు ఉంటాయని తెలిపారు .ఫిబ్రవరి 3 నుండి 22 వరకు ప్రథమ, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి ప్రతిరోజు రెగ్యులర్ ,ఒకేషనల్ విద్యార్థులకు రెండు పూటల ఉదయం 9 నుండి 12 వరకు, తిరిగి మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. పరీక్షల నిర్వహణకు జిల్లా స్థాయిలో కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.మార్చి 5 నుండి 25 వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలకు కూడా ఏర్పాట్లు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, తాగునీరు, బందోబస్తు, జిరాక్స్ కేంద్రాల మూసివేత ,144 వ సెక్షన్ విధింపు, తదితర విషయాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రునాయక్, జిల్లా పరిశ్రమల అధికారి కోటేశ్వరరావు ,గృహ నిర్మాణ శాఖ పీడీ రాజకుమార్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి పాల్గొన్నారు.



ఉపాధి హామీపై సామాజిక తనిఖీ

నవతెలంగాణ-చండూరు

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 2023-24 సంవత్సరానికి గాను మండలంలోని 23 గ్రామ పంచాయతీల పరిధిలో చేసిన పనుల పైన సోమవారం ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్ ఆఫీసర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఓపెన్ ఫోరంలో టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ లో నుండి రూ.17857 రికవరీ చేశామన్నారు.రూ. 6000 పెనాల్టీ వేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి వేణుగోపాలరావు, ఫస్యుద్దిన్, మేనేజర్ గౌతమి, ఎంపీడీవో రాంరెడ్డి, ఏపీవో శీను, సిఆర్పి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

3పథకాల అమలుకు...

మున్సిపాలిటీల్లో ముహూర్తం ఎప్పుడో..?

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేయనున్న నాలుగు పథకాలకు గ్రామసభలు కీలకంగా మారాయి. ఈ క్రమంలో 2024 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వచ్చిన హామీల ప్రకారం 6 గ్యారంటీ పథకాల్లో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక చేయడానికి ప్రామాణికం గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది.



ఇందులో భాగంగా 16 నుంచి 20 వరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులు, కులగణలో అధికారులు సేకరించినట్టు సమాచారం, రేషన్ కార్డుల కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల వివరాలను ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు.

ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించారు. ఇదే తరహాలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 19 మున్సిపాలిటీలో. సైతం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు

ఉమ్మడి నల్లగొండ జిల్లాఅయిన నల్లగొండ ,సూర్యాపేట, యాదాద్రిభువనగిరి జిల్లాల్లో19 మున్సిపాలిటీలో నల్లగొండ జిల్లాలో నల్లగొండ, మిర్యాలగూడ, చండూరు, నకిరేకల్, చిట్యాల, దేవరకొండ, నాగార్జునసాగర్, హాలియా మున్సిపాలిటీలు, సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, కోదాడ ,హుజూర్ నగర్, నేరేడుచర్ల ,తిరుమలగిరి మున్సిపాలిటీలు ఉన్నాయి. యాదాద్రిభువనగిరి జిల్లాలో యాదగిరిగుట్ట, భువనగిరి ,చౌటుప్పల్, పోచంపల్లి మోత్కూర్, ఆలేరు, మున్సిపాలిటీలు ఉన్నాయి.

మున్సిపాలిటీ లో ముహూర్తం ఎప్పుడో..?

ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిర్వహించి మరో మూడు పథకాలను లబ్ధిదారులకు అందజేసేందుకు మున్సిపాలిటీలలో వార్డుల వారీగా గ్రామ సభ నిర్వహించారు. లబ్దిదారుల దరఖాస్తులు, గ్రామసభ ఆమోదం వార్డుల వారీగా కొనసాగింది. ఉమ్మడి జిల్లాలో 1740 గ్రామపంచాయతీలో గాను 71 గ్రామపంచాయతీలో మండలానికి ఒక గ్రామ పంచాయతీని ఎంపిక చేసి లబ్దిదారులకు అర్హత పత్రాలను అందజేసిన విషయం విధితమే. గ్రామానికి ఒక్కొక్క గ్రామ పంచాయతీ యూనిట్ గా గుర్తించి గ్రామ సభ నిర్వహించి అర్హత పత్రాలు అందజేశారు.

మున్సిపాలిటీలో ఏ విధంగా చేస్తారో..?

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలో 12 నుంచి 35 వార్డులుగా మున్సిపాలిటీలు ఉన్నాయి. మూడు పథకాలను గుర్తించేందుకు గ్రామపంచాయతీ యూనిట్‌గా తీసుకున్న విధంగా మున్సిపాలిటీలో వార్డువారీగా ఎంపిక చేసిన లబ్దిదారులకు అర్హత పత్రాలు అందజేస్తారా?. మొత్తం మున్సిపాలిటీ యూనిట్ గా గుర్తించి పథకాలను అమలు చేస్తారా అనే అంశం మున్సిపాలిటీలో చర్చ కొనసాగుతోంది. ఈనెల 26 తో మునిసిపాలిటీ పాలకవర్గం సమయం ముగిసిపోవడంతో ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలో వార్డువారిగా అమలు చేయడం సాధ్యమైతుందా? మునిసిపాలిటీ యూనిట్ గా అమలు చేస్తారా ? గ్రామాలన్నీ పూర్తి అయిన తర్వాత మున్సిపాలిటీల్లో పథకాల అమలు మొదలవుతుందా? అనే ప్రశ్నలు ప్రజల్లో చర్చాంశనీయాంశంగా మారాయి.

పార్కింగ్ చేసిన లారీలే లక్ష్యంగా చోరీలు

- నలుగురు నిందితులు అరెస్ట్- మరో ఇద్దరు పరారీ
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ

నవతెలంగాణ-నకిరేకల్

పార్కింగ్ చేసిన లారీలను దొంగిలించడమే లక్ష్యంగా చోరీకి పాల్పడుతున్న నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు నల్లగొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నల్లగొండలోని రామ్ నగర్‌కు చెందిన పాలడుగు రాజు తన లారీని తిప్పర్తి పోలీస్ స్టేషన్ సమీపంలోని మార్కెట్ యార్డులో పార్కింగ్ చేయగా డిసెంబర్ 24న గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని తిప్పర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా శాలిగౌరారం సీఐ కొండల్ రెడ్డి, తిప్పర్తి ఎస్సై బి సాయి ప్రశాంత్ ఆదివారం సాయంత్రం తిప్పర్తి సెంటర్‌లో నకిరేకల్ రోడ్డు వైపు వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు ఎర్టిగా కార్లు నెంబర్ ప్లేట్ లేకుండా అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో కారులో ఉన్న నలుగురు వ్యక్తులను ఆపి విచారించారు. రాత్రిపూట నెంబర్ ప్లేట్ లేని కారులో ప్రయాణిస్తూ చీకటి ప్రదేశాలలో



పార్కింగ్ చేసిన లారీలను దొంగతనం చేసి విజయవాడలోని ఆటోనగర్ ప్రాంతంలో వాటిని అమ్మి డబ్బులు సంపాదిస్తున్నన్నట్టు విచారణలో తెలింది. తిప్పర్తి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు, చిట్యాల మండలం పెద్ద కాపర్తి పెట్రోల్ బంకులో పార్కు చేసిన రెండు లారీలు తో పాటు నిందితులు మెండే వెంకన్న ,గుంజేటి శ్రీను పేరు మీద ఫైనాన్స్ లో లారీ తీసుకొని ఈఎంఐ లు కట్టకుండా ఫైనాన్స్ ను మోసం చేసి ఆ లారీని సైతం విజయవాడలోని ఆటోనగర్‌లో షేక్ హబీబ్‌కు అమ్మారు. నిందితుల నుండి రెండు ఎర్టిగా కార్లు, రూ. 8.50 లక్షల విలువ గల రెండు లారీలు స్వాధీనం చేసుకున్నారు. కట్టంగూరు మండలం ఆయిటిపాముల గ్రామానికి చెందిన మండే వెంకన్న, గుంజేటి శ్రీనివాస్, కొరుపుల సాయికుమార్, కొత్తగూడెం జిల్లాకు చెందిన ఆరికే రవిలను రిమాండ్‌కు తరలించారు. కేతపల్లి మండలం ఇనుపాముల గ్రామానికి చెందిన కొండ సురేష్, విజయవాడ ఆటోనగర్ కు చెందిన షేక్ హబీబ్ రహమాన్ పరారీలో ఉన్నారు. లారీల దొంగతనం కేసును చేదించిన సిఐ శాలిగౌరారం కే. కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ తిప్పర్తి బి.సాయి ప్రశాంత్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, రాము, పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.



జిల్లా అవార్డులు అందుకున్న జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ మాదకద్రవ్యాల నిర్మూలనపై ఈనెల 24వ తేదీన జిల్లా విద్యాశిక్షణ సంస్థ డైట్ కార్యాలయం నందు జిల్లా స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన, పాటల పోటీల్లో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బొడ్డుపల్లి స్పందన ఉపన్యాసం లో జిల్లా ప్రథమ స్థానంలో ప్రతిభ కనబరచగా, వ్యాసరచనలో మహియ నిషాద్, పాటల పోటీల్లో ఆర్. అలేఖ్య లు జిల్లాస్థాయిలో ద్వితీయ ప్రతిభ కనబరచడంతో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరేడ్ గ్రౌండ్ వేడుకల్లో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి శరత్చంద్ర పవర్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి చేతులమీదుగా విద్యార్థులు ప్రశంస పత్రాలు, మెమోంటోలు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వరావు నాయక్, ఉపాధ్యాయులు, పలువురు నాయకులు, అధికారులు, ప్రజలు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఉత్తమ నాయబ్ తహశీల్దార్‌గా రామకృష్ణకు అవార్డు

నవతెలంగాణ -నార్కట్‌పల్లి



మండల ఉత్తమ నాయబ్ తహశీల్దార్ ఆర్.రామకృష్ణ ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్

మండలంలోని ఊట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం ఆవుల అనంతరెడ్డి మధ్యాహ్న భోజన ప్లేట్లను పంపిణీచేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. పాఠశాల ప్రహరి గోడ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంగ్యానాయక్, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ చిట్టిబాబునాయక్, మేడ సుచరిత తదితరులు పాల్గొన్నారు.

నోటుబుక్స్, మహనీయుల ఫొటోలు పంపిణీ

నవతెలంగాణ - నాంపల్లి

మండలంలోని వడ్డేపల్లి, లింగోటం, దామెర, చిట్టంపహాడ్ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సోమవారం కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్ సహకారంతో ఫౌండేషన్ సభ్యులు నాంపల్లి సతీష్ నోట్ బుక్స్, మహనీయుల ఫోటోలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధనోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంగ ఈశ్వర్, పొలగోని శ్రీకాంత్, పోలగోని నాగరాజు విద్యార్థులు తల్లిదండ్రులు ఊరిపక్క వెంకటయ్య, కటిక సైదులు, గోపు సాయి, నలమాల నరేష్, నల్లగాసు శ్రీశైలం, తళ్ళోజు ప్రవీణ్ చారి, ఉగ్గపల్లి ఈశ్వర్, అబ్బనబోయిన అశోక్, సురేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహాయం ఎంతో తోడ్పాటు

నవతెలంగాణ -పెద్దవూర

దాతల సహకారం ఎంతో తోడ్పాటు అందిస్తుందని పులిచర్ల జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అన్నారు. గణతంత్ర దినోత్సవం రోజు ఉట్లపల్లి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోడిమ సుధాకర్ రెడ్డి 20 వేల రూపాయల విలువ చేసే టైలు, బెల్టులు, బ్యాడ్జీలు ఉచితంగా అందజేశారు..అనంతరం సుధాకర్ రెడ్డికి ఘన సన్మానం చేశారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులుసుదర్శన్,నర్సిరెడ్డి, వెంకన్న, సైదిరెడ్డి నరేందర్ రెడ్డి, షహనాజ్,మురళి, కృష్ణ కుమార్, పరుశురాం, సురేందర్, సాంబయ్య సీఆర్పీ పరమేష్, నాగార్జున, ఫర్హాన,తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని ఉట్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఆటపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు తోడిమ సుధాకర్ రెడ్డి రూ.4వేలతో బాహుమతులు సోమవారం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బిక్షపతి, ఉపాధ్యాయులు ఉపేంద్రమ్మ, నాగిరెడ్డి, రామలింగయ్య కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బీరెడ్డి బాల్ రెడ్డి, పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ ప్రకటించడం పట్ల హర్షం

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్

ఎమ్మార్పీఎస్ వ్యవస్థానక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడం హర్షణీయమని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధాల సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద మందకృష్ణమాదిగ చి త్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు దైద సత్యం, ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి మచ్చ ఏడుకొండలు, అహ్మద్‌ఖాన్, వజ్జగిరి అంజయ్య, ఎడ్ల రమేష్ రేవూరి ప్రతాప్, ఆకారపు రాములు, దైద కిరణ్‌కుమార్, రవికుమార్, ఉబ్బపల్లి శంకర్, దైద గోపి, ఖాజా, దైద సురేష్, కొత్తపల్లి సైదులు, దైద శరత్‌కుమార్, కత్తుల అవినాష్, పవన్, ప్రశాంత్, విష్ణు జోరిగుల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లోనూ సంక్షేమ పథకాలు అమలు చేయాలి

నవతెలంగాణ-శాలిగౌరారం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్నికల ప్రచార సభలో తీసుకున్న ఉచిత పథకాల అమలు నిర్ణయాన్ని పకడ్బందీగా అన్ని గ్రామాలకు అమలు పరచాలని సిపిఐఎం శాలిగౌరారం మండల కార్యదర్శి కామ్రేడ్ చలకాని మల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల జరిగిన గ్రామసభల్లో నాలుగు పథకాలను అమలు చేస్తామని అందరికి ఇస్తామని చెప్పిన తప్పుడు నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ప్రకటన విడుదల చేసిన వారిలో మండల నాయకులు మక్కా బుచ్చి రాములు కల్లూరి లింగయ్య ఎర్ర రమేష్ దేవచ్చితం చలకాని కుమార్ బట్ట సైదులు తదితరులు ఉన్నారు.

చలో నల్లగొండను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రుణ మాఫీ, రైతు భరోసా ఎగ్గొట్టిన రైతు వ్యతిరేక కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ జంగ్ సైరన్లో భాగంగా నేడు నల్లగొండలో నిర్వహించనున్న మహాధర్నాకు తరలిరావాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. కార్యకర్తలు, రైతులు పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

స్త్రీనిధి రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి, వై శేఖర్ రెడ్డి



నవతెలంగాణ - నాంపల్లి

స్వయం సహాయక సంఘాల మహిళలు స్త్రీ నిధి ద్వారా రుణాలు పొంది వాటిని సద్వినియోగం చేసుకోవాలనినల్గొండ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి వై.శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం స్త్రీ నిది ద్వారా నల్గొండ జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకు రూ.58 కోట్ల 40 లక్షల చెక్కును ఆయన నల్లగొండ జిల్లా మహిళ సమైక్యకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మహిళా సంఘాలు రుణాలు పొందిన మహిళలు ఆర్థికంగా వారి కుటుంబాలు అభివృద్ధి బాటలో నడవాలని ప్రతి ఒక్క మహిళా సంఘ సభ్యురాలు ఆర్థిక పురోగతి చెందాలని అన్నారు. తీసుకున్న రుణం ప్రతినెల సంఘ సభ్యులు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు గాలెంక ఇందిర, ఆర్ ఎం శ్రీలేఖ , రామలింగయ్య బ్యాంకు లింకేజీ, బెనర్జీ, అనిత, నాగమణి, సువర్ణ, గీత, రేణుక, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు నల్గొండకు కేటీఆర్ రాక

నవతెలంగాణ -క్లాక్ టవర్



నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో నిర్వహించే రైతు మహాధర్నకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్నట్టు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. సోమవారం క్లాక్‌టవర్ సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్‌లతో కలిసి సభాస్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ సైది రెడ్డి, పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, అభిమన్యు శ్రీనివాస్ ,జమాల్ ఖాద్రి ,మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పథకాల పేరుతో ప్రజల్ని మభ్యపెడుతున్న ప్రభుత్వం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రసన్నరాజు

నవతెలంగాణ -కట్టంగూర్



ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విలువైన కాంగ్రెస్ పార్టీ పథకాల పేరుతో ప్రజల్ని మభ్యపెడుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్నరాజ్ అన్నారు. సోమవారం కట్టంగూర్ లో పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పథకాల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన గ్రామసభలు ప్రజల ఆర్తనాధాలతో రణరంగాన్ని తలపించాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దగా కోరు విధానాలను అడుగడున గ్రామసభల సాక్షిగా తెలంగాణ ప్రజలు బట్టబయలు చేశారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల్లో ఆరు పథకాలను అమలు చేస్తామని మోసపూరిత వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే హామీలను తుంగలో తొక్కిందన్నారు. నల్లగొండలో నిర్వహించే రైతు మహాధర్నాలో నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, నాయకులు యల్లపురెడ్డి సైదిరెడ్డి, గుండాల మల్లేష్, చిట్యాల రాజిరెడ్డి, ముప్పిడి యాదయ్య, మేకల రమేష్, కొప్పు రాములు, చింత నాగార్జున, గద్దపాటి నర్సింహ్మా, నిమ్మనగోటి శివ, కన్నెబోయిన మధు, చింత ముత్తయ్య, పెరికే నగేష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు అండగా నల్గొండ ప్రెస్ క్లబ్

- ఆపదలో ఉన్న వీడియో జర్నలిస్టుకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నల్లగొండ



జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా ప్రెస్ క్లబ్ అండగా ఉంటుందని నల్గొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యరెడ్ల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వీడియో జర్నలిస్టు రవిని ప్రెస్ క్లబ్ కార్యదర్శులు వరకాంతం కిరణ్ రెడ్డి, మొహ్మద్ సయ్యద్ తో కలిసి సోమవారం ఆయన పరామర్శించారు. అనంతరం ప్రెస్ క్లబ్ తరపున రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. తోటి జర్నలిస్టుకు ఆపద వచ్చిన వెంటనే స్పందించిన సహచర జర్నలిస్టులందరికీ ప్రెస్ క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ జర్నలిస్టులకు నల్గొండ ప్రెస్ క్లబ్ ఎప్పుడూ అండగా ఉంటుందని, ఏ ఆపద వచ్చినా ఆదుకునేందుకు ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు నగర భాస్కర్, సోమశేఖర్, వెంకన్న రాజు, శ్రీను, కనకాచారి, డివి యాదవ్, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జంగయ్యకు అవార్డు

నవతెలంగాణ-చింతపల్లి

నారాయణగూడ డిగ్రీ కళాశాల హాల్లో తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ జయంతి సందర్భంగా మాల మహానాడు మండల కన్వీనర్. గాద జంగయ్య కు అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, అరుణోదయ కళాబృందం విమలక్క, సినిమా డైరెక్టర్.ఎండి. రఫీ తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసాం

నవతెలంగాణ-మిర్యాలగూడ



క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరకథ ఆరోగ్యాన్ని కలిగిస్తాయని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్ అన్నారు సోమవారం మండలంలోని కుక్కడం గ్రామంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో గెలిచిన విజేతలకు ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా గెలిచేందుకు కృషి చేయాలన్నారు కార్యక్రమంలో మొనగాల రామచంద్రారెడ్డి అలుగుబెల్లి గోవిందరెడ్డి బంగర్ల నాగరాజు పందిరి మధు బట్టు మాధవరెడ్డి నీలం అంజి గంగాధర్ క్రీడల నిర్వహకులు సాయి ఉదయ్ రమేష్ బొంగర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై ముందుండి పోరాటం



- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలపై ముందుండి పోరాడుతానని ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. సీపీఎస్‌పై అలుపెరుగని పోరాటం చేస్తానన్నారు. మెరుగైన పీఆర్సీ కోసం పెండింగ్ బిల్లుల కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణలో తన వంతు పాత్ర పోషించిన సంగతి తెలిసిందే అని గుర్తు చేశారు. ఇంకా మిగిలిపోయిన కాంట్రాక్టు లెక్చరుల హక్కుల కోసం తన వంతు పాత్ర పోషిస్తానన్నారు. తనకు మొదటి ప్రాణ ప్రాధాన్యత ఓటు వేసి మరోసారి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పెరుమాల యాదయ్య,కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నాణ్యత పరిశీలన



నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఏఈ ప్రదీప్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు సోమవారం పరిశీలించారు. వెలిదండ గ్రామం నుంచి కుతుబ్‌షాపురం గ్రామం వరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఎంఆర్ఆర్ నిధులతో డబల్ రోడ్డు నిర్మాణం జరుగుతోంది. దీనిలో భాగంగా వెలిదండ గ్రామంలో నిర్మిస్తున్న సిసి రోడ్డు నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల జేఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చెనగాని సాంబయ్య సీనియర్ మండల నాయకులు చెనగాని సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కోటయ్య, ఓరుగంటి వీసాల వెంకటేశ్వర్లు, చెనగాని రాములు, సిపిఎం మండల కమిటీ సభ్యులు యానాల సోమయ్య, గండు ఎల్లయ్య, బెల్లంకొండ రఘు, దుగ్గి తిరపయ్య, మాశెట్టి నరసింహారావు, అలవాల నాయుడు, కామల్ల వెంకటి తదితరులు పాల్గొన్నారు.

కష్టాల పాలౌతున్న.. కౌలురైతులు

- పెరిగిన పెట్టుబడి వ్యయం
- గిట్టుబాటు ధర, రైతు భరోసా ఇవ్వాలని వేడుకోలు



నవతెలంగాణ-మునగాల

ప్రకృతి అనుకూలించక పాలకులు ఇచ్చిన హామీలు నెరవేరక కౌలు రైతులు దిగులు చెందుతున్నారు. కౌలు రైతుల సమస్యలు నానాటికి పెరిగి పోతున్నాయి. ఏటేటా పెరిగి పోతున్న పెట్టుబడులతో సతమత మౌతున్నారు. విత్తనాలు మొదలుకొని పంటలు కోతలకు వచ్చే వరకు అన్ని రకాల ఖర్చులు పెరిగాయి. ధరలు గణనీయంగా పెరిగి పోవటంతో కౌలు వ్యవసాయం గిట్టుబాటు కావటం లేదని పలువురు తెలుపుతున్నారు. భూములను కౌలుకు చేస్తే పదిపరక కూడా మిగలటం లేదని వాపోతున్నారు. ఇది ఇలా వుండగా ఈ ఏడాది పకృతి కన్నెర్ర జేసింది. గత ఏడాది ఆగష్టు చివరి వారంలో కురిసిన అతి భారీ వర్షాలకు వందలాది ఎకరాల పంటలు నీట మునిగాయి. పొలాలు ఇసుక మేటలు వేశాయి. వరి నాట్లు కొట్టుకు పోయాయి. చెరువులు కుంటలు తెగి వాగులు పారాయి. దీంతో వా గు పరివాహక ప్రాంతాల్లో వరి పంటలు వారం పది రోజులు నీట మునిగి వరి పైర్లు పాచి పోయాయి. దీంతో కౌలు రైతులు తీవ్ర న ష్టాల పాలైయ్యారు. అప్పటికే రైతులు సగాని పైగా పెట్టుబడులు పెట్టారు. దుక్కిదున్నారు. నాట్లు వేశారు. రసాయన ఎరువులు చల్లి సుమారు 20వేల వరకు ఖర్చు చేసి నష్టాన్ని మిగిల్చుకున్నారు. తీరా పంటలు పొట్ట ఈనే దశకు వచ్చే సమయంలో తిరిగి వానలు దంచి కొట్టాయి. అనేక మాగాణులు గాలి వానలకు పడిపోయి నేలవాలాయి. ఫలితంగా పంట దిగుబడులు తగ్గిపోయాయి. ఇంకా పంటలు నూర్పిడి చేసే సమయంలో వానలు వెంటాడాయి. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం రాసులు తడిసిపోయాయి. ధాన్యం మొలకెత్తింది తడిసి ధాన్యాన్ని అయిన కాడికి అమ్ముకున్నారు. ఒకసారి కౌలు రైతుల పెట్టుబడులు భూయజమానికి ఇచ్చే కౌలు మొత్తం లెక్కిస్తే ఎకరానికి వరి పంటకు 25నుంచి 30వేల వరకు అయ్యే అవకాశం వుంది. యిందు కోసం గవర్నమెంట్ మద్దతు ధర బస్తాకు రూ.1740 చొప్పున 17 బస్తాల ధాన్యం. భూమి కౌలు ఎకరానికి 75కిలోల చొప్పున 13లేక 14 బస్తాలు ఇస్తారు. మొత్తం కౌలు రైతుకు 30బస్తాలు పెట్టుబడులు. కౌలుకే పోతుంది. అంటే ఎకరాని 30బస్తాల ధాన్యం దిగుబడులు వస్తే కౌలు రైతుకు రూపాయి డబ్బులు కూడా మిగలవు. చేతిలో దమ్మిడి లేని కౌలు రైతులు ప్రయి వేటు అప్పులు తెచ్చి పంటలు సా గు చేస్తున్నారు. 5ఎకరాల భూమి కౌలు చేయాలంటే పెట్టుబడులకు సుమారు లక్షా 50వేలు మూట కట్టుకోవాలి. ఇతర రంగాల్లో ఉపాధి అవకాశాలు కరువు కావటంతో అనేక మంది వ్యవసాయ కార్మికులు భూమిలేని పేదలు, మధ్యతర గతి కుటుంబాలు కౌలు రైతులుగా కొనసాగుతున్నారు. దీంతో గ్రామాల్లో కౌలు రైతుల సంఖ్య బాగా పెరిగిపోయింది. కౌలు రైతులు కౌలు రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులకు కూడా ఎకరాని ఏటా 15వేల భరోసా అందిస్తామని హామీ ఇచ్చింది. ఏడాది గడిచినా భరోసా అందక పోవటంతో కౌలు రైతులు ఉసూరు మంటున్నారు.

కౌలు రైతులకు భరోసా అందించాలి: కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌కె సైదా



కౌలు రైతులకు కూడా రైతు భరోసా అందించాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌కె సైదా కోరారు. ఇంకా పంటలకు బీమా అందించాలని సూచించారు. రైతు బీమా, సబ్సిడీలు ఇవ్వాలని కోరారు. రుణ అర్హత కార్డులను ఇవ్వాలన్నారు. బ్యాంకుల ద్వారా కౌలు రైతులకు రుణ సౌకర్యం కల్పించాలన్నారు. కౌలు రైతులకు పైసా మిగలటం లేదు. గడ్డం వినోద్ కౌలు రైతు కౌలు వ్యవసాయం చేస్తే పైసా కూడా మిగలటం లేదని మండల కేం ద్రానికి చెందిన కౌలు రైతు గడ్డం వినోద్ తెలిపారు. పెట్టుబడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలపై చీడ పీడలతో ఆ శించినంత దిగుబడులు రావటం లేదని చెప్పారు.ప్రభుత్వం కౌలు భరోసా అందించి ఆదుకోవాలి.

6 గ్యారంటీలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్న పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలో హాజరైన ప్రతినిధులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. జనవరి 26న రైతులందరికీ రైతు భరోసా బ్యాంకులో జమ చేస్తానని చెప్పి నేటికీ జమ చేయకుండా రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. వ్యవసాయ కార్మికులకు ఇస్తానన్న 12 వేల రూపాయలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని కోరారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకపోతే భవిష్యత్తులో ప్రజలందరిని సమీకరించి ప్రజా పోరాటాలను నిర్మిస్తామని హెచ్చరించారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి బలమైన పోరాటాలు: సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు



జిల్లా సమగ్ర అభివృద్ధికై సీపీఐ(ఎం) బలమైన ప్రజా ఉద్యమాలను రూపొందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్న పార్టీ రాష్ట్ర 4వ మహాసభలో సూర్యాపేట జిల్లాలో గత మూడు సంవత్సరాల కాలంలో నిర్వహించిన ప్రజా పోరాటాల రిపోర్ట్‌ను ఆయన మహాసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని గత మూడు సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేయడం మూలంగా అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయని పేర్కొన్నారు. ఇంకా పరిష్కారం కాని సమస్యలు చాలా ఉన్నాయని వాటి పరిష్కారం కోసం జిల్లా మహాసభలో ఉద్యమాలకు రూపకల్పన చేశామని చెప్పారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యార్థుల మరణాలను ఆపాలని అనేక పోరాటాలు నిర్వహించామన్నారు.



రానున్న కాలంలో సూర్యాపేట జిల్లా సమగ్ర అభివృద్ధికై అనేక ప్రజా పోరాటాలను నిర్మిస్తామన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో ముందుకెళ్తాం: సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు



సూర్యాపేట ప్రాంతానికి ఎంతో చరిత్ర ఉందని ఎంతోమంది అమరవీరులు ఈ ప్రాంతంలో పేద ప్రజల కోసం ప్రాణాలు అర్పించారని, వారి స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడుతామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. మహాసభలో పార్టీ సూర్యాపేట జిల్లా నిర్మాణ నివేదికను ప్రవేశపెట్టి మాట్లాడారు. సూర్యాపేట రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలుచుకునేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు విసుగు చెందిన ప్రజలు నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం)లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని వారందరినీ కలుపుకొని సూర్యాపేట జిల్లాలో బలమైన పార్టీగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. రైతాంగానికి గిట్టుబాటు ధర, వృత్తుల రక్షణ, వృత్తిదారుల సంక్షేమం, అసంఘటిత రంగ కార్మికులకు సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ప్రజా సంఘాలు జిల్లాలో అనేక పోరాటాలు నిర్వహిస్తున్నాయని అన్నారు. ఈ మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, పారేపల్లి శేఖర్రావు నాగారపు పాండు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-మద్దిరాల

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వీరన్న తెలిపారు. సోమవారం జి కొత్తపల్లి గ్రామానికి చెందిన బొబ్బిలి బయ్యయ్య తన సొంత ట్రాక్టర్ (TS29 TA 7620)తో జి కొత్తపల్లి వాగు నుండి మద్దిరాల గ్రామానికి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేయుచుండగా జీ.కొత్తపల్లి గ్రామం వద్ద పట్టుకొని, ట్రాక్టర్ సీజ్ చేసి బొబ్బిలి బయ్యయ్యపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో ఎవరైన ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రైతు దీక్షను విజయవంతం చేయండి

నవతెలంగాణ-నూతనకల్

నేడు నల్లగొండ పట్టణ కేంద్రంలో క్లాక్ టవర్ వద్ద నిర్వహించే రైతు దీక్షను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఇట్టి రైతు దీక్షకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ హాజరవుతున్నారని తెలిపారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

నవతెలంగాణ-నేరేడుచర్ల

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవకులుగా కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్న అధికారులు, తహసీల్దార్ సురిగి సైదులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ చిక్కుల్ల నర్సయ్యను హుజుర్నగర్ నియోజకవర్గ బీఆర్‌యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ సోమవారం ఘనంగా సత్కరించారు. విధుల పట్ల అంకితభావానికి నిదర్శమనమే ఈ అవార్డు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌బి ఒంటెడ్డు పిచ్చిరెడ్డి, సామజిక కార్యకర్త తక్కెళ్ల నాగార్జున, హేమ్లా నాయక్, మలిగిరెడ్డి రాంరెడ్డి, దిప్లా నాయక్ పాల్గొన్నారు.

టీబీ రోగులకు నిక్షయ్ మిత్ర కిట్లు అందజేత

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నలుగురు టీబీ (క్షయ) రోగులకు నిక్షయ మిత్ర కిట్లు అందజేసినట్లు వైద్యాధికారి డాక్టర్ నాగిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిక్షేయ మిత్ర కిట్లు, పేదవారైనా క్షయ రోగులకు దాతల సహకారంతో అందజేసినట్లు తెలిపారు. ఆసుపత్రిలోని డాక్టర్ మరియు సిబ్బంది తమ సొంత డబ్బులతో నలుగురు రోగులకు దత్తత తీసుకొని వారికి ఆరు నెలల పాటు నెలకు 700 నుండి 800 వరకు వెచ్చించి పౌష్టికాహారమైన గుడ్లు, వేరుశనగలు, పప్పు దినుసులు మరియు నూనె తదితర వస్తువులను ఇచ్చినట్లు తెలిపారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో 35 మంది క్షయ రోగులు ఉన్నారని దాతలు ఎవరైనా ముందుకు వచ్చి పేదలైన క్షయ రోగుల పాలిట నిశ్చయ మిత్రగా ఉండొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు సి హెచ్ ఓ సాల్వాది శ్రీనివాస్, జీఎం నరసయ్య ఎంపీహెచ్ఏ, దైద. వెంకటేశ్వర్లు సూపర్వైజర్ మరియు వైద్య సిబ్బంది రోగులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

గౌడ్‌లకు పెండింగ్‌లో ఉన్న ఎక్స్ గ్రేషియాను వెంటనే విడుదల చేయాలని ఎక్స్గ్రేషియాను రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచాలని, రూ.2 వేలు ఉన్న పింఛనులను రూ.4 వేలకి పెంచాలని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎలికట్ట విజయకుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని నసీంపేట లో జరిగిన ఆ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ్ లకు తాటి చెట్టు ఎక్కే ప్రతి గౌడ్‌కి 18 సంవత్సరాలు నిండగా ఐడి కార్డులు ఇవ్వాలని ప్రతి జిల్లా కేంద్రం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం పెట్టాలని తాటి చెట్టు ఎక్కే ప్రతి ఒక్కరికి సేఫ్టీమోకుల కిట్టు ఇవ్వాలని ఆయన అన్నారు. తదనంతరం దంతూరి సోమన్న మాతృమూర్తి దంతూరి గౌరమ్మ దశ దిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి తర్వాత కంటమహేశ్వర స్వామి సన్నిధిలో క్యాలెండర్ ఆవిష్కరణ చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుచ్చయ్య గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిత్తలూరీ నారాయణ గౌడ్, జలగం మల్లేష్ గౌడ్, తాడూర్ లింగయ్య గౌడ్, తాడూరు సైదులు గౌడ్, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, పోలుమల్లో మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గౌడ కులస్తులు పాల్గొన్నారు.



ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

- జిల్లా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ఇంటర్మీడియట్ పరీక్షల కొరకు అని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 93 దరఖాస్తులు వచ్చాయని సంబంధిత శాఖ అధికారులు దరఖాస్తులు వెంటనే పరిష్కరించి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలకు పోలీస్ శాఖ వారు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించాలని సిఆర్‌పిసి సెక్షన్ ప్రకారం 144 సెక్షన్ అమలుపరచాలని జిరాక్స్ సెంటర్లన్ని బంద్ చేయాలని అధికారులు తమ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్టీసీ వారు పరీక్షల సమయంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 03 నుండి 22 వరకు, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు మార్చి 05 నుంచి 25 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్లు పరీక్ష కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు, డిఆర్‌డిఓ వివి అప్పారావు, సిపిఓ ఎల్ కిషన్, ఎల్ డి ఎం బాపూజీ, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిటిడివో శంకర్, డిఇఓ అశోక్, ఎస్సీ అభివృద్ధి అధికారి లత ,బిసి అభివృద్ధి అధికారి అనసూయ, మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీశ్ రెడ్డి, డియమ్ మార్కెటింగ్ శర్మ జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడం సంతోషంగా ఉంది



- మున్సిపల్ మాజీ చైర్మెన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

నవతెలంగాణ-సూర్యాపేట

మున్సిపల్ చైర్మెన్‌గా ఐదేండ్ల పాటు ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతోషంగా వుందని పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ విడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడారు. తన ఐదేళ్ల పదవి కాలంలో సూర్యాపేట పట్టణ అభివృద్ధి కి నిరంతరం కృషి చేశానని అన్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి సహకారంతో పట్టణ సమగ్ర అభివృద్ధి కి నిధులు తీసుకుని వచ్చి పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. ఐదేళ్లపాటు ప్రజలకు సేవలు అందజేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రతి వార్డులో సిసి రోడ్ల నిర్మాణంతో పాటు పలుచోట్ల పార్క్ లు, ప్రకృతి వనాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం, మెయిన్ రోడ్ నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. తాము అధికారం చేపట్టిన తరువాత కరోనా వంటి విపత్కర పరిస్థితులలో ప్రజలకు మున్సిపాలిటీ కార్మికులు అసాధారణ సేవలను అందించారని, వారికి ధన్యవాదములు తెలిపారు. పారిశుధ్య కార్మికులు నిరంతరం పనిచేయడం ద్వారానే పట్టణం పరిశుభ్రంగా వుందన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ల కు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఫ్లోర్ లీడర్ ,కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు , మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధికి కృషిచేయాలి: ఏఈ

నవతెలంగాణ-చిలుకూరు

గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎన్ఎస్పి ఏఈ మానస అన్నారు. సోమవారం మండలంలోని జానకి నగర్ తండా గ్రామంలో మూడు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు ఎస్ డి ఎఫ్ మూడు లక్షల రూపాయలతో ప్రాథమిక పాఠశాలలో వంటగది నిర్మాణానికి పనులను ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులను నాణ్యవంతంగా సకాలంలో చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజిత ఎస్టీ సెల్ జిల్లా నాయకులు బట్టు అమ్మనాయక్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నెల్లూరు భ్రమరాచారి ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు పరమావత్ రాజేష్ నాయక్ మాజీ ఉప సర్పంచ్ శ్యామ్ వెంకటేశ్వర్లు బాలాజీ రవి రాఘవేందర్ రావు పాల్గొన్నారు.

నేడు లబ్ధిదారుల జాబితాపై విచారణ

నవతెలంగాణ-గరిడేపల్లి



ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించిన నియమ నిబంధనలపై మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులకు ఉపాధి హామీ సిబ్బందికి నిర్వహించిన ఈ సమీక్ష సమావేశంలో ఎంపికైన లబ్ధిదారులను, జాబితాలో పేరు రానివారు కొత్తగా చేసుకున్న దరఖాస్తులను మంగళవారం నుంచి పూర్తిస్థాయిలో విచారణ చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రజా పాలన సమావేశంలో సంక్షేమ పథకాల పట్టాలను పంపిణీ చేసిన వారి పూర్తి వివరాలను మరోసారి ఎలాంటి లోపాలు లేకుండా విచారణ చేయాలని ఎంపీఓ ఇన్‌చార్జ్ హరిసింగ్ నాయక్ కోరారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా పథకాలకు ఇప్పటివరకు ఎంపికైన లబ్ధిదారులతోపాటు మిగిలిన దరఖాస్తుదారుల వివరాలను పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని ఆదేశించారు. నూతన రేషన్ కార్డులకు మూడున్నర ఎకరాల లోపు తరి పొలం కానీ 7 ఎకరాల మెట్ట పొలం కానీ ఉన్నవారికి మాత్రమే రేషన్ కార్డు పొందటానికి అర్హత ఉంటుందని ఆయన తెలిపారు. ఒక కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నట్లయితే అటువంటి వారికి ఏ సంక్షేమ పథకం కూడా వర్తించదని ఆయన స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రేషన్ కార్డ్ ప్రామాణికంగా తీసుకుని వివరాలు సేకరించాలని కోరారు. ఆత్మీయ భరోసాకు ఎంపికైన లబ్ధిదారులకు మండల వ్యవసాయ అధికారి ద్వారా లబ్ధిదారుల కుటుంబానికి ఎటువంటి భూమి లేదంటూ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఒక కుటుంబంలో ఇద్దరు కుమారులు ఉండి ఒక ఇల్లు మాత్రమే ఉంటే అందులోని ఒక కుమారుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే అవకాశం ఉంటుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సురేష్ మండలములోని పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు ఖమ్మంలో పీడీఎస్‌యూ విలీన సభ

- సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

గత కొంతకాలంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో విడివిడిగా పనిచేస్తున్న రెండు పీడీఎస్‌యూలు నేడు (ఈనెల 28న) ఖమ్మం అంబేద్కర్ భవన్‌లో జరిగే విలీనసభ ద్వారా ఐక్యమవుతున్నాయని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్ అన్నారు. సోమవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్థానిక చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ ఐక్యత దేశంలో ఉన్న మరిన్ని విప్లవ విద్యార్థి సంఘాల ఐక్యతకు తోడ్పాటున అందిస్తుందన్నారు. దీని ద్వారా దేశవ్యాప్తంగా బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పాలకులు మారిన వారి విధానాలు మారకపోవడం వల్ల విద్యారంగం రోజురోజుకు తీవ్రమైన సమస్యలతోని సుడిగుండంలోకి వెళుతుందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో పిడిఎస్యు బలమైన పోరాటాల నిర్మిస్తుందన్నారు. రెండు విప్లవ సంఘాల ఐక్యత దానికి తోడ్పాటున అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్, జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, నాయకులు మహేష్, నవీన్, వినయ్, పవన్, శ్రీధర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

భావోద్వేగాలతో మున్సిపల్ కౌన్సిల్ వీడ్కోలు



నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రజలకు జవాబుదారీగా బాధ్యతలు నిర్వర్తించి సంతృప్తితో కొందరు కౌన్సిల్ సభ్యులు అసంతృప్తితో మరికొందరు వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ పాలకమండలి పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో తిరుమలగిరి మున్సిపాలిటీ కౌన్సిల్ సభ్యులకు కమిషనర్ వెంకట మణికరణ్ అధ్యక్షతన సోమవారం తిరుమలగిరి పట్టణ పరిధిలోని ఎస్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో వీడ్కోలు సన్మాన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు గడిచిన ఐదు సంవత్సరాలలో ప్రజలకు తమ వంతు సేవలు అందించామని, వారికి సహాయ సహకారాలు అందించిన అధికారులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకట మణికరణ్ వార్డుల కౌన్సిలర్లకు శాలువా, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఐదేళ్ల కాలంలో ప్రజలకు సుపరిపాలన అందించినందుకు చైర్మన్ మరియు కౌన్సిలర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఈఓగా అశ్వనికి అవార్డు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సూర్యాపేట జిల్లా ఎస్సీ కార్పొరేషన్‌లో (ఈఓ) ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న హుజూర్ నగర్ పట్టణానికి చెందిన సమ్మెట అశ్వనికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఇచ్చే ఉత్తమ ప్రశంసా పత్రం అవార్డును జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు చేతుల మీదుగా ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రశంసాపత్రం అందుకున్నారు. క్రమశిక్షణతో తన విధి నిర్వహణ నాయబ్ తహసిల్దార్‌గా గతంలో విధులు నిర్వహించిన నిజాంబాద్ జిల్లా (డిచ్ పల్లి)లో కూడా ఆమె ప్రభుత్వ ఉద్యోగ సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్తమ ప్రశంసా పత్రం అవార్డులు ఇవ్వటం పట్ల హుజూర్ నగర్ ప్రాంతవాసులు బంధువులు స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు రాబోయే రోజుల్లో పదవిలో మరింత గుర్తింపు పొంది పేరు ప్రఖ్యాతలను సంపాదించాలని వారు ఆకాంక్షించారు.



'సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి'

నవతెలంగాణ-తుంగతుర్తి

సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్, మత్తుమందులు, రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తుంగతుర్తి ఏఎస్ఐ భగవాన్ అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ క్రాంతి కుమార్ సూచనల మేరకు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులకు పలు విషయాలపై పోలీస్ కళాబృందం చేత అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ మేరకు మొబైల్ ద్వారానే 80శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయని, పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు.సైబర్ నేరాల పట్ల 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ రాంబాబు,సాయికుమార్, హెూంగార్డు ప్రసాద్ కళాబృందం ఇన్చార్జి ఎల్లయ్య, గోపయ్య, గురులింగం, కృష్ణ, నాగార్జున ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



పద్మ అవార్డులో తెలంగాణకు అన్యాయం

నవతెలంగాణ-భువనగిరి

పద్మ అవార్డుల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.పద్మ అవార్డులలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లవుతున్నా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపుతూనే ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేసిన సిఫార్సులను లెక్కచేయకుండా అవార్డులను ప్రకటించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు ప్రాధాన్యత కల్పిస్తూ తెలంగాణకు ఇవ్వాల్సినవి ఇవ్వకుండా ఉండడానికి చూస్తుంటే,రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వానికి గుర్తింపు లేనట్టుగా అనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేబినెట్ మినిస్టర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్రానికి పద్మ అవార్డులు ఇవ్వకపోవడం ఆలోచించాల్సిన విషయమన్నారు.బీజేపీ తన వైఖర్ని మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రానున్న బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు.దేశంలో అన్ని రాష్ట్రాల కంటే మెరుగైన టాక్స్ లు కడుతున్న రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. తెలంగాణను, తెలంగాణ ఆత్మగౌరవాన్ని గుర్తించాల్సిన బాధ్యత ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు క్యాబినెట్ మినిస్టర్లపై ఉందన్నారు.

సైన్స్‌ల్యాబ్ ఆన్‌వీల్స్ ప్రోగ్రాం ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి

కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం భువనగిరి నందు సైన్స్‌ల్యాబ్ ఆన్ వీల్స్ అనే ప్రోగ్రాంను జాయింట్ డైరెక్టర్ రాజీవ్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులకు పుస్తక పఠన అనుభవంతో పాటు ప్రత్యక్ష అనుభవం కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి స్టేట్ కోఆర్డినేటర్ శిరీష,జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ ప్రసంగించారు.కార్యక్రమ స్పాన్సర్ మహేందర్‌రెడ్డి నేతృత్వంలో జరిగే ఈ కార్యక్రమాన్ని ఇన్‌చార్జి అరుణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో కేజీబీవీ భువనగిరి స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ సంతోషి,ఇతర స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పీఆర్‌ఓ సురేష్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, వ్యక్తిగత కార్యదర్శి ఆదిమూలం సురేష్ జన్మదినం పురస్కరించుకొని ఆలేరు మండల కేంద్రంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్స్ జర్నలిస్టులు శాలువాతో ఘనంగా సన్మానించారు. హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రింట్,ఎలక్ట్రానిక్స్ మీడియా జర్నలిస్టులు యేలుగల కుమారస్వామి, ఆరే భానుప్రసాద్, గుండు మహేందర్,సీసాసాయి, కొరుటూరు ఉపేందర్, కుళ్ళ సిద్దులు, సిరిగిరి స్వామి, బోడ నరేష్, గుండు మధు,జూకంటి బీరప్ప, మంచన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సురేష్‌కు శాలువాతో ఘనంగా సన్మానం

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆలేరు కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ అధ్యక్షుడు ముదిగొండ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆదిమూలం సురేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలేరు పీఏసీఎస్ డైరెక్టర్ కట్టేగోమ్ముల సాగర్‌రెడ్డి, మన్నే సంతోష్, దూడలరాజశేఖర్, ఆలేటి అనిల్,పోరళ్ళ సతీష్, భాస్కర్ పాల్గొన్నారు. పటేల్‌గూడెం మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్, బహుదూర్‌పేట మాజీ సర్పంచ్ కుళ్ళ నరసింహులు, సన్నిహితులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

సేవాలాల్,బంజారా భవన్‌కు భూమి కేటాయించాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ పేరున బంజారా భవన్ నిర్మాణానికి మండలకేంద్రంలో రెండెకరాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ బంజారా సేవ సంఘం జిల్లా అధ్యక్షులు కరెంటోతు భిక్షపతినాయక్ అధ్యర్యంలో సోమవారం ఆ సంఘం నాయకులు కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం వెంట మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కలెక్టర్‌కు రాసిన లేఖను కూడా పొందుపరిచారు.మండలంలో 28 గిరిజనతండాలు ఉన్నాయని, 15వేల లంబాడీ జనాభా ఉందని వివరించారు.సేవాలాల్ మందిరం,బంజారాభవన్‌కు భూమి కేటాయించాలని కోరారు. ఎక్కడ అవకాశం ఉందో పరిశీలించి నివేదిక పంపాలని కలెక్టర్ ఫోను ద్వారా చౌటుప్పల్ ఆర్డీవోను ఆదేశించారు.వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కరెంటోతు శ్రీను నాయక్,మాజీ సర్పంచులు కాట్రోతుసాగర్,బానోత్‌కిషన్, జరుపులజగన్, పానుగోతుబాలునాయక్, కరెంటోతు శ్రీరామ్,కరెంటోతు గోపి, రాంసింగ్,జరుపుల రఘు,సపవత్ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణలక్ష్మీ చెక్కులను ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన్ను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సముద్రాల సత్యం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ, నియోజకవర్గ నాయకుల తుంగకుమార్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్‌గౌడ్, ఎం.సంతోష్, రాజయ్య, కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

మెగా జాబ్‌మేళా 2025 పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహాకారంతో ఈనెల 30న నిరుద్యోగ విద్యార్థులకు 'మెగా జాబ్ మేళా -2025' ఏర్పాటు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మెగా జాబ్ మేళా-2025 పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చదువుకున్న చదువుకు తగ్గ ఉద్యోగం, వారి నైపుణ్యతకు తగ్గ ప్రతిఫలం ఈ జాబ్ మేళాలో లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజారాం,వైస్ ప్రిన్సిపాల్, ప్లేసెమెంట్ ఆఫీసర్ ఎస్ నాగమణి, వి.నందకుమార్,డాక్టర్ మల్లేశం, డాక్టర్ రవీందర్, వెంకటేశ్వర్లు, ఎన్సీ సౌజన్య, జె.భారతి, ముత్యాలు, విద్యాసాగర్, బాలరాజు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగయువతకు ప్రయివేట్‌రంగంలో ఉద్యోగ అవకాశాలు

- జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రయివేట్‌రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల 29వ తేదీన ఉదయం 11 గంటలకు జిల్లా ఉపాధి కల్పనా అధికారి కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితీ తెలిపారు. 220 మేడిప్లస్ పోస్టులకు హైదరాబాద్ వారు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పీఆర్టీయూ ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలకేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ఉపాధ్యాయ సంఘం నాయకులు నిరసన తెలియజేశారు.సిపిఎస్ విధానాన్ని రద్దు కోరుతూ నినాదాలు చేశారు.తహసీల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్ మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాదాని జోసెఫ్ ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భాషపాక రాములు, ఆకుల వేణుగోపాల్, సత్యనారాయణరెడ్డి,పూల నాగయ్య,చామల శ్రీధర్, లక్ష్మణ్, సైదులు ,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని బోగారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.సంఘం గౌరవ అధ్యక్షులుగా మేడి కృష్ణ, అధ్యక్షులుగా మేడి సాయిబాబ, ఉపాధ్యక్షులుగా ఏర్పుల నవీన్, ప్రధాన కార్యదర్శిగా బోడ పరుశురాములు, కోశాధికారిగా మేడి యాదయ్య, సంయుక్త కార్యదర్శిగా మేడి శివ నారాయణ, సలహాదారులుగా చింతల వెంకటేష్, ఏర్పుల కిరణ్, మేడి నరసింహ, మేడి లింగస్వామి, రత్నం నరసింహ, మేడి నరసింహ, మేడి రవీందర్ మేడి సుమన్‌లను ఏకగ్రీవంగా ఎనుకున్నారు.

పుర్రు నివారణా టీకాలను సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-రామన్నపేట



గొర్రెల, మేకల పెంపకం దారులు పశుసంవర్ధక శాఖ ఉచితంగా వేస్తున్న పుర్రు నివారణ టీకాలను జీవాలకు వేయించి సద్వినియోగం చేసుకోవాలని శ్రీమల్లికార్జున గొర్రెల, మేకలపెంపకం దారుల సంఘం అధ్యక్షురాలు గోగు పద్మ వెంకటేశ్వర్లు యాదవ్ కోరారు.సోమవారం మండలంలోని జనంపల్లి గ్రామంలో జీవాలకు పుర్రు నివారణ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీఅసిస్టెంట్ భానుచందర్, పండుగస్వామి, ఎర్రబోయినకిష్టయ్య, ఆగుఎల్లయ్య, ఆగు సుభాష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని బండ సోమారం గ్రామంలో ఆ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ చేసి గ్రామంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నానం పద్మకృష గౌడ్ , మాజీ సర్పంచ్ సురుపంగ మాధవి అయిలయ్య, కాంగ్రెస్ నాయకులు నల్లమాసు జంగయ్య నల్లమాసు శివరాజు, దంతూరి శ్రీనివాస్, ఎర్రం కరుణాకర్, యాట రమేష్ పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 42 అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ , జిల్లా పరిషత్ కార్య నిర్వహణ అధికారి శోభ రాణి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వీరారెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుని మృతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు తోటకూరి నర్సింహ(43) గుండెపోటుతో మృతి చెందాడు. వారం రోజుల కింద అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో హైదరాబాద్‌లోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న రాత్రి మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు.మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నాడు. గ్రామంలో గ్రామ పంచాయతీ ఉద్యోగం చేస్తూ తనకు వచ్చిన చిన్న పాటి జీతం రూ.9500 లతో తన కుటుంబాన్ని పోషించేవాడు. తనకు ఉన్న కొద్దిపాటి 1.10 ఎకరాల భూమిలో వ్యవసాయం సాగుచేస్తు ఉండేవాడు. ఆ ఉన్న భూమి రిజర్వాయర్ లో ముంపునకు గురైంది



నష్టపరిహారం రాకపోవడంతో తీవ్ర మనోవేదన చెందేవడని, ఉన్న 25 గొర్రెలను అమ్మి, వచ్చిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి 7,60,000 రూపాయలు సరిపోక తెలిసిన వాళ్ల దగ్గర అప్పులు చేసి తన పెద్ద కూతురు వివాహం జరిపించాడు.అయిన కూడా కుమార్తె వివాహం అప్పులు తీరలేదని భూమి నష్టపరిహారం వస్తే ఉన్న అప్పులు తీర్చి రెండో కూతురు పెళ్లిచేద్దాం అని తీవ్ర మనోవేదనకు గురయ్యేవాడు. ప్రభుత్వం ఇండ్ల నష్టపరిహారం మంజూరైన నిర్వాసితులకు చెల్లించక పోవడం మనోవేదనకు గురయ్యాడు.ఈక్రమంలో గుండెపోటుతో మృతి చెందాడు. గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికుడిగా విధులు నిర్వహిస్తూ నల్లాలు పెడుతూ అందరితో కలివిడిగా ఉండే నర్సింహ ఇకలేడని తెలిసి గ్రామస్థులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుని కుటుంబాన్ని భువనగిరి మాజీ సింగిల్విండో చైర్మెన్ ఎడ్ల సత్తిరెడ్డి,మాజీ ఎంపీటీసీ ఉడుత శారదా ఆంజనేయులుయాదవ్ పరామర్శించారు. మృతుని కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, మృతుని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు.

సురేందర్‌రెడ్డికి కేశవరావు జాదవ్ స్మారక పురస్కారం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ ఉద్యమకారుడు ప్రముఖ విద్యావేత్త రావి సురేందర్‌రెడ్డి ప్రొఫెసర్ కేశవరావు జాదవ్‌స్మారక పురస్కారం అందుకున్నారు.ఆదివారం రాత్రి హైదరాబాదులోని నారాయణగూడ భారతి డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం, ప్రజాగాయని విమలక్క, ప్రముఖ జర్నలిస్ట్ పాశం యాదగిరి పాల్గొని అవార్డును అందజేశారు. వక్తలు మాట్లాడుతూ కేశవరావుజాదవ్ సేవలను కొనియాడారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఆడిటోరియానికి కేశవరావు జాదవ్ పేరు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ప్రజా ఉద్యమకారులు కేశవరావు జాదవ్ స్నేహితులు, అభిమానులు,



శిష్యులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటం లేకుండా జెండా ఎగురవేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మోత్కూర్

గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగ అమలు చేసిన రోజును స్మరించుకుంటూ ఆదివారం జనవరి 26న జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డా. బీ.ఆర్ అంబేద్కర్, చిత్రపటం ఏర్పాటు చేయ్యకుండా జెండా ఆవిష్కరణ చేశారని ఘనపాక నవీన్ అన్నారు.ఈ సందర్భంగా సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.



పట్టణంలోని భువనగిరిరోడ్డులో నిబంధనలకు విరుద్ధంగా అంబేద్కర్ ఫొటోను పెట్టకుండా జాతీయ జెండాను ఎగురవేసిన బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేడి వినయ్, మెంట గణేష్, పందుల విగ్నేష్, పాలడుగు సైయి, మణి,స్వామి, చింటూ పాల్గొన్నారు.

విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఆర్డీఓకు వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను విడుదలచేయాలని కోరుతూ సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరామ్‌దేవ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన రూ.7500 కోట్ల బకాయిలను విడుదలచేయాలని డిమాండ్‌చేశారు. ప్రస్తుతం ఇస్తున్న స్కాలర్‌షిప్‌లను ఐదువేల నుండి 20వేల రూపాయల వరకు పెంచాలన్నారు. చదువుకునే ప్రతి విద్యార్థికి ప్రభుత్వమే పూర్తిగా ఫీజు భరించాలని తెలిపారు. 2025 బడ్జెట్‌లో విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించాలన్నారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. ఖాళీగా ఉన్న రెండు లక్షల 50వేల ఉద్యోగాలను భర్తీ



చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల మహాలింగం, అశోక్, సందీప్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలుచేయాలని డప్పులతో ర్యాలీ

నవతెలంగాణ-చౌటుప్పల్

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుచేయాలని డిమాండ్‌చేస్తూ ఫిబ్రవరి 7న మంద కృష్ణమాదిగ పిలుపుమేరకు తలపెట్టిన లక్ష డప్పులు, వేల గొంతుల ఆత్మగౌరవ సాంస్కృతిక ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం చౌటుప్పల్‌కు చేరుకున్న కళానేతల బృందానికి ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి బోయ లింగస్వామిమాదిగ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతరం కళానేతల కళాప్రదర్శన బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు డప్పులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామిమాదిగ, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణమాదిగలు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత అమలు కోసం మరో పోరాటం చేయాల్సిన అవసరం లేదని, కానీ కొందరు మాలలు అడ్డంకుల వల్ల మాదిగ బిడ్డలు రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో కాటిపాక శంకర్, మీసాల గణేశ్, బోయ దేవేందర్, కోరగోని లింగస్వామి, సందెల శ్రీనివాస్, తూర్పింటి రవి, బర్రె సుధాకర్, ఊదరి వెంకటేశ్‌మహాజన్, బోయ మల్లేశ్, రాము, ఊదరి శ్యామ్‌సుందర్, బొడ్డు శ్రావణ్‌కుమార్, ఆరుట్ల లింగస్వామి, కట్టెల లింగస్వామి, సుక్క అర్జున్ పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వినతి

నవతెలంగాణ-మోటకొండూరు

ఉపాధ్యాయులకు కొత్త పింఛన్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని పీఆర్టీయూటీఎస్ మండల శాఖ అధ్యక్షుడు కే.ఉమాశేఖర్, ప్రధాన కార్యదర్శి శ్రీపతి నరేందర్ డిమాండ్ చేశారు.సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో డిప్యూటీ తహసీల్దార్ జయ లక్ష్మికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు లోకేష్, ఎన్నికల కమిటీ కన్వీనర్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల రమేష్, జిల్లా కార్యదర్శులు శ్రవణ్ కుమార్, రాజశేఖర్ రెడ్డి ,భవాని మండల కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సుధారాణి, శ్రీలత, సీఆర్పీ సత్తిరెడ్డి పాల్గొన్నారు.

వరంగల్‌లోని ఎంజీఎం హాస్పిటల్‌లో బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డుకు విజయభార్గవ్ ఎంపిక

నవతెలంగాణ-భువనగిరి

వరంగల్‌లోని మహాత్మాగాంధీ హాస్పిటల్‌లో విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ విజయభార్గవ్‌కి బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డు రావడంతో భువనగిరి పట్టణంలో డాక్టర్‌ని ఘనంగా శాలువాలతో,పూలమాలలతో సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఈరపాక నరసింహ మాట్లాడుతూ పేద ప్రజలకు అందు బాటులో ఉంటూ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న ఈ సమాజంలో విజయభార్గవ్ లాంటి డాక్టర్ ఉండడం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజల అదృష్టమన్నారు. పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేకమంది ప్రాణాలను కాపాడిన గొప్ప డాక్టర్ అన్నారు.అతితక్కువ ఫీజులతో అతి తక్కువ మందులతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నటువంటి రోగులను కాపాడుతూ సేవలందిస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగురుగుల రఘుబాబు, గ్యాస్ చిన్న, డాకూరి ప్రకాష్, కాలియా నాగరాజ్, అందే నరేష్, యువజన కాంగ్రెస్ నాయకులు బట్టు సందీప్, ఎండి మసూద్, అలీమ్, కాలియా కిషోర్ పాల్గొన్నారు.



మున్సిపల్ ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ గంగాధర్

నవతెలంగాణ-మోత్కూర్

మున్సిపల్ ప్రత్యేక అధికారిగా యాదాద్రి అదనపు కలెక్టర్ గంగాధర్, సోమవారం అయన బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ పాలకవర్గం పదవి కాలం ముగి యడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ఉన్నారు.





చౌటుప్పల్ చిరువ్యాపారుల సంఘం అధ్యక్షునిగా యాదగిరి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలో సోమవారం ఐఎన్‌టీయుసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బోయ రామచంద్రం, జిల్లా ప్రధానకార్యదర్శి చామకూర రాజయ్య, మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేశ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ చిరువ్యాపారుల సమావేశం నిర్వహించారు. అనంతరం చిరువ్యాపారుల సంఘం నూతనకమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బోదుల యాదగిరి, ఉపాధ్యక్షునిగా ఎమ్‌డి.చాంద్‌పాషా, కార్యదర్శులుగా వలిగొండ బిక్షం, బందారపు శివ, కోశాధికారులుగా ముత్యాల గణేశ్, పాలకూర వెంకటేశ్, అడ్వయిజర్‌గా నిమ్మల చరణ్‌గౌడ్, మహిళా అధ్యక్షురాలిగా భారతమ్మ, ఉపాధ్యక్షురాలిగా పారిజాత, రాములమ్మ, కారింగ ఉషమ్మ, బోయ ఆండాలు, గౌరవ అధ్యక్షులుగా ఎర్రసాని విజయ్‌కుమార్‌తోపాటు మరికొంతమందిని ఎన్నుకున్నారు. అనంతరం యాదగిరిని చిరువ్యాపారులు సన్మానించారు.

మెనూచార్జీలు పెంచాలని ధర్నా

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మార్కెట్ ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన పథకంకు మెనూచార్జీలు పెంచి కోడిగుడ్లు, వంటగ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మెనూ చార్జీలు పెంచి మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు బుచ్చమ్మ, కృష్ణ, మణెమ్మ, నిర్మల, ఉమా, సంధ్య, మంగ, లత, శ్యామ్, పారిజాత, పద్మ, లక్ష్మి, పుష్ప, సుధాకర్, రాజు, మమత, గంగమ్మ, వెంకటేష్ పాల్గొన్నారు.



ప్రభుత్వ విప్ పీఆర్‌ఓ సురేష్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ఆలేర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పీఆర్ఓ ఆదిమూలం సురేశ్ జన్మదిన వేడుకలు సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సురేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వదించారు. ఆలేరు నియోజకవర్గంలోని మండలాల నాయకులు కార్యకర్తలు,మీడియా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపల్‌లో స్పెషల్ ఆఫీసర్ల పాలన

నవతెలంగాణ-భువనగిరి

మున్సిపల్ కౌన్సిల్ కాలపర్విత్తి ముగిసినందున రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక సంస్థలకు స్పెషల్ ఆఫీసర్‌లను నియమిస్తూ కలెక్టర్ హనుమంతరావు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి, యాదగిరిగుట్ట, ఆలేరు, మోత్కూరు, పోచంపల్లి చౌటుప్పల్ మున్సిపాలిటీలకు ప్రత్యేక స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. సోమవారం నుండి మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్లు పర్యవేక్షిస్తారు.మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి నూతన పాలకవర్గాలు ఏర్పడే వరకు వీరు విధులను నిర్వహిస్తారు.



భువనగిరి మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌గా అడిషనల్ కలెక్టర్ కే.గంగాధర్

ప్రభుత్వ ఆదేశాల మేరకు కౌన్సిల్ యొక్క కాలపరిమితి ముగిసినందున జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కె.గంగాధర్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ పి.రామాంజులరెడ్డి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పశులకు ఉచిత చికిత్సా శిబిరం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని సంగెంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స, పశువులకు కృత్రిమ గర్భదారణ, నట్టల నివారణ మందుల పంపిణీ, చూడి పరీక్షలు, వివిధ చికిత్సలు చేశారు. అనంతరం దూడల ప్రదర్శన నిర్వహించారు. శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యులు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి అధికారి డాక్టర్ రాజశేఖర్, మండల పశు వైద్యధికారి రామ్మోహన్‌రెడ్డి, సిబ్బంది మహేష్, రేఖ, మల్లేశం, ఉపేందర్, వెంకటరమణ గోపాల మిత్రులు శ్రీశైలం, మల్లేశం, స్వామి పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మండలంలోని సాయి గూడెం గ్రామంలో బండి సిద్దులు, బండి శ్రీను తండ్రి బండి సిద్దయ్య ఆదివారం ఉదయం మరణించగా, కుటుంబ సభ్యులను, సోమ వారం మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే, గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్‌గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడువెంకటేష్, పట్టణ ఉపాధ్యక్షుడు బీదని బాలరాజు, కొండ చంద్రారెడ్డి, మిల్క్ సొసైటీ చైర్మన్ ఊదరి రాములు, పుట్ట పవన్, మహేందర్ రెడ్డి, అంజయ్య, నగేష్, బి.నర్సింహులు, జి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

కూరెళ్ల ఉప్పలయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మున్సిపల్‌కేంద్రానికి చెందిన కూరెళ్ల ఉప్పలయ్య, అనారోగ్యానికి గురి కావడంతో, విషయం తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సోమవారం ఉప్పలయ్య నివాసానికి వెళ్లి పరామర్శించారు, అనంతరం రూ.10వేలను ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, ఏఎంసీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కూరెళ్ళ కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మెంటల్ నాగేష్, కాంగ్రెస్ నాయకులు కూరెళ్ల శ్రీరాములు,బయ్యని రాజు, కళ్లెం నరసింహ, మోత్కూరి సురేష్, సుంకిశాల అనిల్, మెంటరాజు, బందెల రవి, పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | జనవరి 28, 2025 | www.navatelangana.com

బుద్ధ వనం సందర్శించిన నాగపూర్ బౌద్ధులు

నవతెలంగాణ-నాగర్జునసాగర్



అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను సోమవారం నాడు నాగపూర్ కు చెందిన నాగపూర్ కి చెందిన బౌద్ధ మతస్తులు సందర్శించారు. సాగర్ సందర్శనలో భాగంగా వీరు నాగార్జునకొండ మ్యూజియాన్ని, అక్కడ పునర్మిత కట్టడాలైన మహాస్థూపం ,సింహాల విహారాన్ని సందర్శించారు. అనంతరం బుద్ధవనం చేరుకొని బుద్ధ చరిత వనములో బుద్ధుని పాదాల వద్ద వందనం సమర్పించారు. అనంతరం వీరు బుద్ధ చరితవనం, స్తూప పనం, ధ్యాన వనములను సందర్శించి మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు. మహారాష్ట్రకు చెందిన రాజా టూర్స్ అండ్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో తెలంగాణలోని బౌద్ధ ప్రాంతాలను సందర్శిస్తున్నట్లుగా వారు తెలిపారు .వీరికి స్థానిక టూరిజం గైడు సత్యనారాయణ నాగార్జునకొండ ,బుద్ధవనం విశేషాలను వివరించారు.

పదవి ముగిసినా ప్రజలకు అందుబాటులో ఉండాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట




కౌన్సిలర్‌గా పదవి కాలం ముగిసిన ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి కోరారు. సోమవారం బీఆర్ఎస్ కౌన్సిలర్ల సన్మాన సభలో ఆమె మాట్లాడారు. పదవులు ఎవరికి శాశ్వతం కాదని ప్రజల మధ్యలో ఉండడమే ముఖ్యమన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ కౌన్సిలర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య,పట్టణ అధ్యక్షులు పాపట్ల నరహరి వైస్‌చైర్మెన్ మేడ బోయిన కాటంరాజు కౌన్సిలర్లు, బూడిద సురేందర్ దండే బోయిన అనిల్ ,ఆవుల మమతా సాయి యాదవ్ ,కోఆప్షన్ సభ్యులు గొర్ల పద్మ సయ్యద్‌బాబా తదితరులు పాల్గొన్నారు


అధికారుల తప్పిదంతో అర్హులకు అందని ఇందిరమ్మ ఇండ్ల పథకం

- మండలంలో దరఖాస్తు... పట్టణంలో ఆన్‌లైన్‌లో..
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నమత్‌పెల్లి గ్రామంలో ప్రజా పాలనలో గ్రామానికి చెందిన బండి పద్మ ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుంది. కానీ అధికారులు ఆన్లైన్లో ఎంటర్ చేసేటప్పుడు బండి పద్మ ప్రజా పాలనలో ఆన్ లైన్‌లో ఎంటర్ చేసేట ప్పుడు సంబంధిత ఆపరేటర్ తప్పిదంతో భువనగిరి మండ లంలోని నమాత్ పెల్లి గ్రామానికి చెందిన బండి పద్మ దరఖాస్తు భు వనగిరి పట్టణంలోని ఆరవ వార్డులో ఆన్‌లైన్‌లో ఎంటరైంది.





పట్టించుకోని అధికారులు....

భువ నగిరి మండ లంలోని నమాత్‌పల్లి గ్రా మానికి చెందిన బండి పద్మ దరఖాస్తుచేసుకున్న అప్పటికి పట్టణంలో ఆరో వార్డులో ఎంటరైంది.ఈ విషయాన్ని సంబంధిత అధికారులు గుర్తించి, గ్రామానికి అప్లికేషన్ను ఫార్వర్డ్ చేయాల్సి ఉంది.కానీఅలా చేయకుండా ఆరోవార్డులోని అధికారులు ఆ దరఖాస్తులు పరిశీలించకుండా, తనకు సంబంధం లేదన్నట్టుగా భువనగిరి పట్టణంలోని ఆరో వార్డులో ఉన్న బండ్రు పద్మ పేరుతో పాటుగా వారి స్థలాన్ని ఆన్‌లైన్‌లో ఎంటర్ చేశారు. ఎంటర్ చేసేటప్పుడు వారి యొక్క ఆధార్ కార్డు పూర్తి చిరునామాలు పరిశీలించాల్సి ఉంటుంది. ఆధార్ కార్డులో బండి పద్మానికి స్పష్టంగా కనపడినప్పటికీ, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మొబైల్ ఫోన్‌నెంబర్ అన్ని కూడా కూడా పద్మ అయినప్పటికీ అధికారులు ఇంకా అలసత్వంగా ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయడంతో ఒక అర్హురాలికి అన్యాయం జరిగిందని బాధితురాలు ఆరోపిస్తున్నారు. కాగా గతంలో ఈ విషయంపై భువనగిరి ఎంపీడీవోకు దరఖాస్తు చేసుకున్నారు. స్పందించకపోవడంతో జిల్లా కలెక్టర్‌కు సైతం వినతిపత్రం అందజేశారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పటికైనా ఇలాంటి తప్పులు జరగకుండా అధికారులు చూసి, బండి పద్మ పేరుమీద తప్పుడుగా ఆన్‌లైన్ రికార్డు చేసిన అధికారులపై చర్యలు తీసుకొని, తిరిగి నమాత్‌పల్లి గ్రామంలో ఎంటర్ చేసి , ఇందిరమ్మ ఇంట్లో వచ్చేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

అద్దె ఇంట్లో కిరాయి కుంటున్నాం
బాధితురాలు బండిపద్మ



నాలుగేండ్లుగా కిరాయికి ఉంటూ, ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు వస్తే కట్టుకుంటామని చూస్తే అధికారులు తప్పిదంతో మాకు అన్యాయం జరిగింది. ఇప్పటికైనా అధికారులు జరిగిన తప్పిదాన్ని గుర్తించి తమకు న్యాయం చేయాలి.

ఆన్‌లైన్‌లో తప్పులను ఆఫ్‌లైన్‌లో సరిచేసుకునే అవకాశం కల్పించాలి
మాజీ వార్డు సభ్యులు ఎల్లాంల వెంకటేశ్‌యాదవ్



ఇందిరమ్మ యాప్‌లో అధికారులు ఆన్‌లైన్‌లో తప్పుడుగా నమోదు చేయడం వలన అర్హులైన వారికి అన్యాయం వాటిల్లింది. ఆన్‌లైన్‌లో జరిగిన తప్పిదాలను ఆఫ్‌లైన్‌లో సరిచేసి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి.

నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలి

- రైతు భరోసా పెండింగ్ దరఖాస్తులన్నింటిని
- నెలాఖరులోగా పరిష్కరించాలి
- గ్రీవెన్స్ లో 119 పిర్యాదులు
- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



పాతబడిన అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు ,ఏరియా ఆసుపత్రుల స్థానంలో నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మండలాల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు .అలాగే పాతబడిన అద్దె భవనాలలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలను వెంటనే కొత్త భవనాలలోకి మార్చాల్సిందిగా ఆమె ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నుండి ప్రారంభించిన రైతు భరోసా పెండింగ్ దరఖాస్తులన్నింటిని నెలాఖరులోగా పరిష్కరించాలని జిల్లాలోని అందరూ రెవెన్యూ డివిజనల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు .జిల్లా స్థాయితో పాటు ,మండల గ్రామస్థాయిలో ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతంగా చేయాలని సూచించారు.అంగన్వాడి కేంద్రాలు పాత అద్దె భవనాలలో నిర్వహిస్తున్నట్లయితే పడిపోయేందుకు అవకాశం ఉందని, దానివల్ల పిల్లలకు ప్రమాదం జరిగే ఆస్కారం ఉన్నందున వెంటనే కొత్త భవనాలలో కి మారాలని ఆమె సూచించారు. గ్రీవెన్స్ లో 119 పిర్యాదులు ఈ సోమవారం జరిగిన ప్రజావాణిలో సుమారు(119) మంది పిర్యాదుదారులు వారి ఫిర్యాదులను కలెక్టర్‌తో పాటు, అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జంతువులపై క్రూరత్వాన్ని ప్రదర్శించకుండా అవగాహన కల్పి ంచేందుకు పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు. జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు ,గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి,పశుసంవర్థక శాఖ జిల్లా అధికారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి

నవతెలంగాణ-కోదాడటౌన్

అంతర్జాతీయ వ్యాసరచన పోటీల్లో కోదాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మొదటి బహుమతి సాధించింది. పదవ తరగతి చదువుతున్న తాళ్లూరి రేఖశ్రీని సోమవారం ఆ పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు డి.మార్కండేయ అభినందించినారు. గడుగ్గాయి మాసపత్రిక, కెనడా ఆన్టెన్ పత్రిక సంయుక్తంగా నిర్వహించిన సంక్రాంతి పోటీలు 2025, విచక్షణతో కూడిన మొబైల్ వాడకం అనే అంశంపై వ్యాసరచన పోటీలో తెలంగాణ, సూర్యాపేట జిల్లా, కోదాడ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు వ్యాసరచన పోటీలో తాళ్లూరి రేఖ శ్రీ (ప్రథమ) రూ.1500 నగదు బహుమతి, కథా రచన పోటీలో ఇదే పాఠశాలకు చెందిన ఎండి. ఆఫిఫా (తృతీయ) నగదు బహుమతి రూ.500 ప్రోత్సాహక బహుమతులు, సర్టిఫికెట్లును షేక్ ఫాతిమా, గుంజ వెన్నెల, ఆత్మకూర అమూల్య లభించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీర బ్రహ్మచారి, చిన్నప్ప, జానకిరామ్, బడుగుల సైదులు, దేవరాజ్, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ, ముక్తర్, అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

గ్రామీణ యువత క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలి



- మునుగోడు ఎస్సై ఇరుగు రవి

నవతెలంగాణ-మునుగోడు

గ్రామీణ యువత క్రీడా నైపుణ్యాన్ని పెంపొం దించేందుకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ మిషన్ పరివర్తన్-యువతేజం కార్యక్రమంలో భాగంగా నిర్వహించే కబడ్డీ పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని మునుగోడు ఎస్సై ఇరుగు రవి అన్నారు. సోమవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ గ్రామాలలో యువత తమలో ఉన్న క్రీడ నైపుణ్యాన్ని పెంపొందించు కునేందుకు గొప్ప అవకాశం అని అన్నారు. ఆసక్తి గల గ్రామీణ యువకులు తమ యొక్క టీం సభ్యుల పేర్ల జాబితాను సంబంధిత పోలీస్ స్టేషన్ లో తేది ఫిబ్రవరి 2 తేదీ లోపు నమోదు చేసుకోవాలని కోరారు.మండల స్థాయిలో కబడ్డీ పోటీలు మార్చి 3 నుండి 9 తేదీ వరకు పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు .గెలుపొందిన అభ్యర్థులకు మొదటి బహుమతిగా 5000, ద్వితీయ బహుమతి గా 2500రూపాయలు, తృతీయ బహుమతిగా 1500 అందించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు మార్చి 10 నుండి 16 వరకు డివిజన్, జిల్లా స్థాయి పోటీ 20 నిర్వహించబడతాయని అన్నారు. డివిజన్ స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు ప్రథమ బహుమతిగా 10000, ద్వితీయ బహుమతి గా 5000 , తృతీయ బహుమతిగా 2500 ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు మొదటి బహుమతిగా 25000 ,ద్వితీయ బహుమతి 15000, తృతీయ బహుమతిగా 10000 ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఉత్తమ అవార్డులు అందుకున్న అధికారులు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ప్రజలకు అందుబాటులో ఉండి మంచి సేవలను అందించినటువంటి కొండమల్లేపల్లి మండల ఎంపీడీవో బాలరాజు రెడ్డి, ఎస్సై రామ్మూర్తి, డిప్యూటీ తాసిల్దార్ ప్రశాంతుల సేవలను జిల్లా అధికారులు గుర్తించి ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా పరేడ్ గ్రౌండ్లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి శరత్చంద్ర పవర్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవో గా బాలరాజు రెడ్డి, ఉత్తమ ఎస్ఐగా రామ్మూర్తి, ఉత్తమ డిప్యూటీ తాసిల్దారుగా ప్రశాంతులకు జిల్లా ఉత్తమ అవార్డు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం కొండమల్లేపల్లి మండలంలోని పలువురు రాజకీయ నాయకులు, మాజీ సర్పంచులు, అధికారులు, పత్రిక విలేకరులు, వివిధ గ్రామాల ప్రజలు ఉత్తమ అధికారులుగా అవార్డులు అందుకున్నటువంటి కొండమల్లేపల్లి మండల అధికారులకు అభినందనలు తెలిపారు.

ఫిబ్రవరి నుంచి సీపీఐ గ్రామ, మండల మహాసభలు

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పిలుపు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ఫిబ్రవరి నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ మండల గ్రామ మహాసభలకు సిద్ధంగా ఉండాలి అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మభిక్షం భవనంలో ఎల్లావుల రాముల అధ్యక్షతన జరిగిన జిల్లా కౌన్సిల్ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో దోపిడీ లేని, అంతరాలు లేని, సమ సమాజం స్థాపన కోసం పెట్టుబడిదారి విధానాలను వ్యతిరేకంగా కార్మిక, కర్షక ప్రజాధోపిడి పాల్పడుతున్న వర్గాలను వ్యతిరేకంగా మార్క్స్ సిద్ధాంతాన్ని ఆచరిస్తూ నిరంతరం అన్ని రంగాలలో కార్మిక శ్రేయస్సు కోసం ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించిన పార్టీ సిపిఐని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తెల నారాయణరెడ్డి, కంబాల శ్రీనివాస్, ఎల్లంల యాదగిరి, కృష్ణారెడ్డి, డి మల్లేశ్వరి, బూర వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు తొట్ల ప్రభాకర్, మూరగుండ్ల లక్ష్మయ్య, ఖమ్మం పాటీ రాము, కొండ కోటయ్య, రెమిడీల రాజు, దొడ్డ వెంకటయ్య పాల్గొన్నారు.

జాతీయ ఎలక్ట్రీషియన్‌డే హర్షణీయం

నవతెలంగాణ-సూర్యాపేట



థామస్ అల్వా ఎడిసన్ విద్యుత్ బల్బ్ కనిపెట్టిన రోజును జాతీయ ఎలక్ట్రీషియన్‌డేగా జరుపు కోవడం హర్షణీయమని తెలంగాణ ప్రయివేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తోటశ్రవణ్ కుమార్ అన్నారు. ఎలక్ట్రీషియన్‌డే సందర్భంగా సోమవారం స్థానిక సంఘ కార్యాలయం వద్ద యూనియన్ జెండా ఆవిష్కరించి కేక్ కటింగ్ చేసి ఆయన మాట్లాడారు. థామస్ అల్వా ఎడిసన్ మానవ జాతిని ప్రభావితం చేసిన విద్యుత్ బల్బు, ఫోనోగ్రాఫ్ లాంటి అనేక ఉపకరణాలను రూపొందించిన ఒక గొప్ప శాస్త్రవేత్త, వ్యాపారవేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ మహిమద్ అలీ, షేక్ నబీ, బరిశెట్టి శ్రీనివాస్, బరిశెట్టి సోమయ్య, పోరెడ్డి విఠల్ రెడ్డి, సట్ల మధు, పొట్టబత్తిని జానయ్య, గండ్ర రమేష్, బ్రహ్మచారి, వినయ్, వంశి, జైపాల్ రెడ్డి, సత్యనారాయణ, రవి, యాదగిరి పాల్గొన్నారు.

వంట వండొద్దంటున్నారు సారూ.. మాకు న్యాయం చేయండి

- సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంఈఓకు వినతి

నవతెలంగాణ-మునుగోడు



18 ఏండ్లుగా మండలంలోని కొంపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంట కార్మికులుగా పనిచేస్తున్న మమ్మల్ని వంట వండొద్దు అంటున్నారు సారూ.. మాకు న్యాయం చేయండి అంటూ వంట కార్మికులు సోమవారం ఎంఈఓ కు సీఐటీయూ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా స్కూల్ స్టాఫ్ కు వారంలో 25 గుడ్లు అదనంగా పెట్టాలని డిమాండ్ చేశారు కానీ గుడ్ల ధర పెరగడంతో పెట్టలేమన్నందుకు కుట్రపూరితంగా తమను తొలగించి కొత్తవారిని పెట్టుకుంటామని ప్రధానోపాధ్యాయులు, పిటి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. వంట ఉండేందుకు పాఠశాల లోపటికి వెళ్లకుండా గేటు దాటి లోపటికి రావద్దని పోలీసులను బెట్టి బెదిరించడం ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు..? ఉన్నతాధికారులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, వంట కార్మికులు బోయపర్తి సుజాత, బోయపర్తి అంజమ్మ, బోయపాటి సుగుణమ్మ, వీరుడు రాజ్యలక్ష్మి ఉన్నారు.

రైతు ధర్నాను విజయవంతం చేయండి: ప్రసన్న రాజ్

నవతెలంగాణ-నకిరేకల్



బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నల్లగొండలో ఈ నెల 28న మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి నాయకత్వములో జరిగే రైతు మహా ధర్నాను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్ కోరారు. సోమవారం నకిరేకల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ధర్నాకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని, నకిరేకల్ నియోజక వర్గంలోనీ అన్ని మండలాల నుండి రైతులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జిల్లా అధికారులకు కలెక్టర్ అభినందనలు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్




ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ విజయవంతంగా అమలు చేయడంలో భాగస్వాములైన గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న ప్రభుత్వ యంత్రాంగం సేవలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అభినందించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో వెబెక్స్ వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపికకు ఈ నెల 16 నుండి 20 వ తేదీ వరకు క్షేత్రస్థాయి విచారణ, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణలో ప్రజల సహకారం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకాలను విజయవంతంగా అమలు చేయడానికి అధికారుల కృషి , ప్రతిష్టాత్మక పనితీరును కలెక్టర్ ప్రశంసించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో కొన్ని తప్పులు జరిగినట్లు దృష్టికి రావడం జరిగిందని అధికారులు జాగ్రత్తగా పరిశీలించాలని, అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే అందాలని కలెక్టర్ తెలిపారు. ఆహార భద్రత కార్డులు కొరకు సోషల్ ఎకనామిక్స్ సర్వే, మీసేవ, ప్రజా పాలన లో తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి ఇవ్వాలని ఉద్యోగులు, ఇన్కమ్ టాక్స్ కట్టే వారి దరఖాస్తులు రిజక్ట్ చేయలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కూడా ఒక కుటుంబానికి ఒక ఇల్లు ఒక కుటుంబంలో ఇద్దరికీ మంజూరు చేయవద్దని పరిశీలించి అర్హులకు మాత్రమే ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు .ఈ నాలుగు సంక్షేమ పథకాల అమలులో అర్హులకు మాత్రమే అందేలా చూడాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఇంకా దరఖాస్తు చేసుకొని వారు ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజా పాలన సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చుని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన పేదలకు అందించడంలో స్ఫూర్తితో పనిచేయాలని ఆయన సూచించారు. సంక్షేమ కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతరం ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేయుటలో ఒక టీముగా ప్రతి ఒక్కరు ఐకమత్యంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఉద్యోగి సేవాకాలంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగికి ఆశీర్వాదమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు, డిఆర్‌డిఓ వివి అప్పారావు, డిఇఓ అశోక్ , పశుసంవర్ధక అధికారి శ్రీనివాస్ ,మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీశ్ రెడ్డి, డీఎస్ఓ రాజేశ్వరరావు, డిడబ్ల్యు నరసింహారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్ నాయక్, ఇండస్ట్రియల్ అధికారి సీతారాం నాయక్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమ నిధులు దుర్వినియోగం

- భవన నిర్మాణరంగం రాష్ట్ర కార్యదర్శి రాస మల్ల కొమురయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కార్మికులకు చెందాల్సిన సంక్షేమ బోర్డు నిధులు, రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రాస మల్ల కొమురయ్య విమర్శించారు. ఈనెల 31వ తేదీన కార్మికుల సమస్యల పరిష్కారం కొరకై, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో టి అంజయ్య భవనం, కార్మిక భవన్ ముట్టడి, చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని రైల్వేగేట్ వద్ద ఆ సంఘం నాయకులతో కలిసి కరపత్రం విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ భవన నిర్మాణరంగా కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఉధృతంగా పనిచేస్తున్నామన్నారు. వెల్ఫేర్‌బోర్డుకు మా కార్మికున్ని చైర్మెన్‌గా నియమించాలన్నారు. సంక్షేమపథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పొద్దన్నారు. టెండర్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల కార్డు శాశ్వత కాలం పనిచేయాలని చెప్పారు. కార్మిక శాఖకి మంత్రిని కేటా యించాలన్నారు. ప్రతి కార్మికునికి 55 ఏండ్లకే పెన్షన్ సౌకర్యం కల్పిం చాలన్నారు. ప్రమాద వశాత్తు మర ణించిన కార్మికులకు రూ.10లక్షల బీమా సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. ఉపాధిహామీ కార్మికులను పర్మినెంట్‌గా బోర్డు నుండి తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణకార్మిక సంఘం మండల అధ్యక్షులు, ఎగిడి సిద్ధులు, పట్టణ అధ్యక్షులు దూడల ప్రవీణ్, సభ్యులు ఎల్లయ్య ,బీరయ్య, రాజయ్య,యాదగిరి,సిద్ధులు, మహేందర్ పాల్గొన్నారు.

పద్మశాలీలు రాజకీయ అధికారం వైపు పయనించాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు

నవతెలంగాణ-తిరుమలగిరి

పద్మశాలీలు ఐక్యతగా ఉండి రాజకీయ అధికారం వైపు పయనించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు అన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో తిరుమలగిరి మున్సిపాలిటీ పద్మశాలి సంఘం నూతనంగా ఎన్నికైనటువంటి పట్టణ అధ్యక్షులు చింతకింది మురళి మరియు కమిటీని సోమవారం పద్మశాలి సంఘం కార్యా లయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాంప్రభూ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల మంది ఉన్న పద్మశాలీలు ప్రస్తుతం రాజకీయ పదవులలో వెనుకంజులో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ అధికారంలో మిగతా కులాలను కలుపుకొని రాజకీయ అధికారంలో భాగస్వాములను చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి పట్టణ అధ్యక్షులు చింతకింది మురళి, మహేశ్వరం అభిలాష్, ఏలే అంజయ్య, గజ్జల ఉపేందర్, తుమ్మ విజయ్ కుమార్, రచ్చ నవీన్, మిర్యాల యాదగిరి, మెట్టు సాయి, చింతకింది వీరస్వామి, రాపోలు సత్యనారాయణ, అక్కల రమేష్, రచ్చ శ్రీనివాస్, పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి పొన్నం వెంకట్, వైట్ల మురళి, తుమ్మరాజు పట్టణ కార్యవర్గంతో పాటు, మాజీ కార్యవర్గం పద్మశాలి కుల పెద్దలు తోపాటు బీసీ సంక్షేమ సంఘం నాయకులు ముద్దంగుల యాదగిరి, అంబటి మహేష్ గౌడ్, శీలం ఉపేందర్ గౌడ్ పాల్గొన్నారు.



గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి

- ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సపావత్ రాములు నాయక్

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి సహకరించాలని మాజీ ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సపావత్ రాములు నాయక్ కోరారు. సోమవారం స్థానిక బంజారా ట్రస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన బంజారా సేవా సంఘ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తండాలను పంచాయతీలుగా మార్చడంలో గిరిజనులకు రిజర్వేషన్ పెంచడంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం పోరాటాల కృషి ఫలితమే అన్నారు. గిరిజనులంతా ఐక్యంగా ఉంటూ జాతి బలోపేతానికి సహకరించు కోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో గిరిజనులకు సముచిత స్థానం కల్పించాలని పేర్కొన్నారు. అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీలు గిరిజనులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కిషన్ సింగ్ నాయక్, జిల్లా అధ్యక్షుడు ధరావత్ బాబు నాయక్, బంజారా భవన్ అధ్యక్షుడు లూనావత్ పాండు నాయక్,జిల్లా జనరల్ సెక్రెటరీ వెంకన్న నాయక్, డివిజన్ అధ్యక్షుడు కాల్ రామ్ నాయక్, పట్టణ అధ్యక్షుడు ధరావత్ రెడ్యి నాయక్, ఉపాధ్యక్షుడు సోమ్లా నాయక్ ,రాష్ట్ర నాయకులు వీరన్న నాయక్, రాజేష్ నాయక్, పూల్ సింగ్ నాయక్, బాలాజీ నాయక్ ,లచ్చిరాం నాయక్ ,శత్రు నాయక్ ,శాంతాబాయి, కుమారి బాబు నాయక్ ,వెంకన్న నాయక్, బాలు నాయక్ ,లచ్చు నాయక్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE (WOMEN COURT): AT NALGONDA
O.S.NO. 66 OF 2021

Between:
Tera (@ Gaddam Priyanka and another ...Plaintiffs.
And
Tera Kanmalamma and others Defendants.

To:
D-6. TERA SUDHAKAR REDDY S/o Tera Raghava Reddy, age: 52 years, Occ: Agriculture, R/o #401, Haritha Enclave, Harithapuri Colony, Swamy Narayana Nagar, Gurramguda X Road. Hyderabad- 501510, Ph no. 8328537562
D-7. TERA Ravinder Reddy S/o Raghava Reddy, age: 50 years, Occ: Agriculture, R/o H.No. 5-90. (Vill&M) Pedda Adeserla Pally, (D) Nalgonda.TS -508243.
D-8. TERA MANIPAL REDDY S/o Raghava Reddy, age: 47 years, Occ: Agriculture, R/o H.No. 5-90, (Vill&M) Pedda Adeserla Pally, (D) Nalgonda. TS- 508243,Phone: 8187826479 Ph no.9705280144
D-10. TERA RAJAGOPAL REDDY S/o Raghava Reddy, age: 40 years, Occ: Private Employee, R/o H.No. 5-90, Occ: MRO office, (Vill&M) Pedda Adeserla Pally, Dist Nalgonda. Ph no-9573332946
D-13. KOTLA JAGADEESH S/o Narayana age: 36 years, Occ: Business, R/oH.no.5-87/1, Sagar Road, (Vill&M) Konda Mallepally, District. Nalgonda. TS -508243 TS-508243 Phone No. 9705280144
D-14. RAGIFANI SRINIVASA CHARY S/o Padmanabh, age: 44 years, Occ: Business, R/o H.No.17-591,BNR Colony, (V&M) Deverkonda, (D) Nalgonda, TS- 508248: Phone:9848896871
D-15. BANDARU SRILATHA W/o Venkatesh age: 32 years, Occ: Housewife, R/o H.no.7-2 10/20, Srilaxmi Ganesh nagar Colony, Bairamalguda, Saroornagar, Ranga Reddy Dist. TS 500079 Ph no. 9949998848
D-16. SAMUDRALA PRAKASH S/o Narshimha,age:57years,Occ:Business, R/o H.no. 1952, Thyagaraj Nagar colony, Near Aravind College, Karmanghat, Jillalguda, Ranga Reddy Dist., TS- 500079. Ph no-9440966434
D-17. AKUTHOTA JANGAIAH S/o Ramachandraiah age: 60 years, Occ: Business, R/o H.no.10-47/1, Venkateshwar Nagar,(Vill)Mall, (M) Chintapally,(D)Nalgonda TS-508250 Ph no-9441119646
D-18. GATTU KAVITHA W/o Srinivasulu, age: 37 years, Occ: Housewife. R/o (Vill&M) Pedda Adiserla Pally, (D) Nalgonda, TS- 508243, Ph no-9989738777
D-19. BANDARU SRIKANTH S/o Venkateshwarlu age: 38 years, Occ: Business, R/o. H.no.4-85, BC Colony, (Vill) Pittalagudem, (M) Gurrampude, Dist Nalgonda. TS- 508256 Phone no-9441365061
D-20. BODDUPALLI MAHENDAR S/O Buchaiah, age: 36 years, Occ: Agriculture, R/o H.no.232, BC Colony. (Vill&M) Pedda Adiserla Pally, Dist Nalgonda. TS- 508243 Phone no 9182971814
D-22. KUKKADAPU SHOBHA W/o Ram Srinivas, age: 31 years, Occ: Housewife, R/o H.no. 19-80, Gandhi nagar,(Vill&M) Devarakonda, District Nalgonda, TS-508248 Phone no 9640696250
D-23. VORSU VIJAYA LAXMI @ EEDAMMA W/o Narasimha, age: 38years, Occ: Housewife, R/o H.no. 86, GVR Colony, (V) Ragannaguda, Hyathnagar, R.R Dist., TS S01510 Ph no-7995690720
D-24. DUNDIGALLA VENKATESHWARLU S/o Narayana age: 49 years: Occ: Business; R/o H.No: 3-192,Vasavi Bazar, Sagar Road, (V&M) Kondamallepalli , (D) Nalgonda,TS 508243: Ph no: 9491369004
D-28. TELUKUNTLA VENKAT REDDY S/o Laxma Reddy, Age:27 years, Occ: Agriculture, R/o : H.NO- 4-38,(V) Surepalli,(P) Palvai, (M) P.A Pally, (D) Nalgonda ,TS-508257 Ph no: 9908400295
D-29. KONDURU NARESH KUMAR S/o Chandramouli, age: 30 years, Occ: Business, R/oH.No-C-9, (V) G.Bheemanapally, (M) P.A pally (D)Nalgonda 508257 Ph no 9553987213
D-31. SAMUDRALA SANTOSH KUMAR S/o S.Laxmi Narayana, age : 36 years, Occ:Agriculture, R/o: H.No - 1-24, (V) Gudipally (M) P.A Pally (D) Nalgonda, TS 508257. Ph no.7732090456
D-32. KURAKULA SAJAMMA W/o Yallaiah, age:37 years, Occ: Agriculture, R/o H.no.1 10,(V) Azmapuram, (M) Pedda Adiserlapally. (D) Nalgonda- 508243. Ph no - 9666846218
D-33. VOORE KRISHNAIAH S/o Sathaiah, age: 51 years, Occ: Business, R/o H.no. 1 7 165,Pragathi Hills,(V) Meerpet,(M) Saroor Nagar, (D) R.R -500097. Ph no -9392312385
D-34. VORSU VIJAYA LAXMI @ EEDAMMA W/o Narsimha, age: 38years, Occ: Housewife, R/o H.no.1-95/2/P-86, GVR Colony,(V) Ragannaguda, Hayathnagar, R.R Dist., TS. 501510, Ph no-7995690720
D-35. KOTAGIRI RAVI KUMAR S/o Chandramouli, age: 45 years, Occ: Business. R/o H.No: 25; Khanamet, (V) Kondapur, (M) serilingampally, (D) R.R,TS - 500084
D-36. GADDAMPALLY RAVINDER REDDY S/o G.Venkat Reddy, age: 45years, Occ: Business, R/o H.No. 1-14, (V) Pulicharla, (M) Peddavoora, (D) Nalgonda, TS- 508266. Ph no- 9949013433
D-40. KAMISHETTI SHEKHAR S/o Pandaraiah, age: 44 years, Occ: Business R/o H.no. 2-26 . Sagar Road (V&M) Kondamallepally, (D) Nalgonda, TS- 508243, Ph no: 9440142906
D-42. PERMA SHOBHA RANI W/o Venkat Kamalakar Reddy, age: 42years, Occ: Housewife. R/o H.No. 8-3-228-587, Rahmath Nagar, Khairatabad, Yousufguda, Hyderabad,TS S00045. Ph no-9703344847,
D-44. SAMA NARAYANA REDDY S/o Sama Gopal Reddy, age: 59years, Occ: Agriculture, R/o H.No. 1-85, Narajuna Colony,(V) Ragannaguda, (M)Abdulapurment, RR Dist., TS- 501510.Ph no-9390557596
D-45. TERA SONALI REDDY D/o Tera Sudhakar Reddy, age: 27 years, Occ: Housewife, R/o#401, Haritha Enclave, Harithapuri Colony, Swamy Narayana Nagar, Gurramguda X Road,Hyderabad- 501510, Ph no. 9963301389
D-46. DODDI VIDYA SAGAR S/o Krishnaiah, age: 30 years, Occ: Business, R/o H.no.5 183; Vasavi Bazar, (V&M) Konda Mallepalli, (D) Nalgonda, TS- 508243. Ph no: 9963818837
D-48. MARAM VENKATESHWARLU S/o Marram Murali, age : 44 years, Occ: Business, R/o H.no.4-143,(V&M) Konda Mallepally, (D) Nalgonda TS-508243; Ph no: 9948483805
D-49. DODDI SRINIVASULU S/o D. Chandraiah, age: 47 years, Occ: Business, R/o H.NO.18-18, Gandhi Nagar, Sahaj kids college near (V&M) Devarakonda (D)Nalgonda, TS- 508248. Ph no: - 9885555821
D-50. KOTAGIRI SUNIL S/o Chandramouli,age: 37 years, Occ: Business, R/o (V) Ghanapuram, (M) P.A Pally (D)Nalgonda, TS- 508257.Ph no: 9705994047
D-51. DACHEPALLY VENKATAIAH S/o Krishnaiah, age: 44 years, Occ: Business, R/o (Vill) Pochampalli, (Post.)Koppol, (M)Gurrampode, (D)Nalgonda. TS-508256. Ph no - 9849850745
D-52. VIDIYALA KRISHNA S/o Srinivasulu , age: 46 years, Occ: Business, R/o: Hno-19 44/12, Ayyappa Nagar,(V&M) Devarakonda, (D) Nalgonda, TS-508248, Ph no: 9848005781
D-53. HARINARTHI SWATHI W/o Chandra Anand, age: 31 years, Occ: Housewife, R/o: -Plot no. 52, Sriranga Nagar, Jawahar Nagar, Moulali, Hyderabad- 500040.Ph no: 9000121418
D-54. CHUNDURI KRISHNAIAH S/o Late Iddaiah, age: 61 years: Occ: Business, R/o H.No.5-11-47/1, Venkateshwara Nagar ,Mother Teresa school, (V) kapra, (M) Moulali, Hyderabad 500040; Ph no - 9966566176
D-55. GUDUGUNTLA PRAVEEN KUMAR S/o Pandaraiah age: 33 years, Occ: software Engineer. R/o H.No. 1-14, (V) Shakajipuram: (M) Gurrampode. (D) Nalgonda, TS- 508257. Ph no: 9940419895
D-56. GUDUGUNTLA PRAVEEN KUMARS/o Pandaraiah age: 33 Engineer years: Occ: software R/o H.No. 1-14:(V) Shakajipuram; (M) Gurrampode. (D) Nalgonda, TS- 508257; Ph no: 9940419895
D-58. TADISHETTI VENU S/o Papaiah, age: 43 years, Occ : Business, R/o H.No. C -133 , (V&M) Kondamallepally, (D) Nalgonda, TS- 508243, Ph no: 9848956050
D-59. DUNDIGALLA VENKATESHWARLU S/o Narayana age: 49 years; Occ: Business; R/o H.No: 3-192,Vasavi Bazar, Sagar Road, (V&M) Kondamallepalli , (D) Nalgonda, TS- 508243. Ph no: 9491369004
D-60. VEERAMALLA SATISH S/o V.Paramesh, age: 35 years, Occ: Business, R/o H.no.1 10, (V) Angadipeta X Road, (M)P. A. Pally, (D) Nalgonda, TS- 508243, Ph no.- 9908400380
D-61. AMBOTHU RAJESH S/o A.Somla, age: 25 years, Occ: Agriculture, R/o H.No. 1-11, Kevula Thanda, (V&M) Kondamallepally, (D)Nalgonda, TS- 508243
D-62. BODIGA RAMESH GOUD S/o Gandaiah. B, age: 50years, Occ: Business, R/o H.no.I 11, Sagar Road,(V&M) Konda Mallepally, (D) Nalgonda, TS- 508243. Ph no-9440890184
D-65. BOLLU YADAIAH S/o Bolu Sathaiah, age: 22 years, Occ: Business, R/o H.no. 1-10, (V) Angadipeta X Road, (M)P. A. Pally, (D) Nalgonda, TS- 508243, Ph no- 9959696604
D-67. GURRAM VENKATESHWARLU S/o G. Venkataiah, age: 56 years, Occ: Business, R/o H.no.1 2-94, (V) Ghanapur X Road, (M)P. A. Pally, (D) Nalgonda, TS-508257, Ph no. 9959158449
D-68. SHAIK BURAN S/o Nizamuddin, age: 38 years, Occ: Business, R/o HNo-131-2-1020, TurpuBazar, Near Capital public school, (V)Gorantla, (M&D)Guntur, AP-522034. Ph no 8897060976
D-69. SHAIK HALIMA W/o Nirnjan, age: 48 years, Occ: Housewife, R/o HNo-1-1, Dugyala (V) Tirumalagiri, (M)Pedda Adiserla Pally, (D) Nalgonda, TS-508243.
D-70. SHAIK SAIDABI W/o Nirnjan, age:43 years, Occ: Housewife, R/o HNo-1-1, Dugyala (V)Tirumalagiri, (M)Pedda Adiserla Pally, (D)Nalgonda, TS-508243.
D-73. CHENNA SAMBA SHIVUDU S/o Chenna Omkaram, age: 35years, Occ: Business, R/o Hno 18-412, Nandishwar Nagar, (V&M) Devarakonda, (D) Nalgonda, TS- 508248.Ph.no 9494058530
D-74. V0ORE MURALI S/o V.Janardhan, age: 35years, Occ: Business, Rlo H.no.4-207/1. (V&M) Konda Mallepally, (D) Nalgonda, TS- 508243.Ph.no-9963941866
D-76. DUNDIGALLA ASHOK S/o Naraiah. D, age: 47years, Occ: Business, R/o H.no.3-192, (v&M) Konda Mallepally. (D) Nalgonda, TS- 508243.Ph.no-8008574408
D-77. KONDURU NARESH KUMAR S/o Chandramouli, age: 30 years, Occ: Business, R/o H.No. C-9. (V) G. Bheemanapally. (M) P.A pally (D)Nalgonda 508257, Ph no- 9553987213
D-78. BANDARU MALLESH S/o Bandaru Lingaiah. age: 22years, Occ: Agriculture, R/o H.no.2-75, BC Colony.(V) Gudipally. (M)Pedda Adiserla Pally, (D) Nalgonda, TS- 508257. Ph.no-9553987213
D-79, TERA PADMA W/o Tera Sudhakar Reddy, age: 45 years, Occ: Housewife, Rlo #401, Haritha Enclave. Harithapuri Colony, Swamy Narayana Nagar, Gurramguda X Road, Hvderabad- S01510 Ph no. 8328537562
D-82. SAMA KRISHNA REDDY S/o S.Malla Reddy, age: 33years, Occ: Agriculture, R/o H.no.1-1. (V) Polkampally, (M)P. A. Pally, (D) Nalgonda, TS- 508257. Ph.no- 8374784958
D-83. PADALA DHANAMMA W/o Chinnaiah. P, age: 37years, Occ: Agriculture, R/oH.no.1-11, (V) Singarajupally (M)Pedda Adiserla Pally, (D) Nalgonda, TS- 508257.
D-84. NIMMALA ANJAIAH S/o NJddaiah, age:33years, Occ: Thapi mestri, R/o H.no.17 322/1. Sanjay Colony, (V&M) Devarakonda, (D)Nalgonda, TS-508248,Ph no- 8464813028
D-85. THONUKUNURU KRISHNAIAH S/o T. Narayana, age: 53years, Occ: Business, R/oH.no.3-36, (V) Chamalapally, (M)Nampally, (D) Nalgonda, TS- 508256
D-86. ABBANONI VENKATAIAH S/o Ramulu, age: 35years, Occ: Business, R/o H.no.I-11, (V)Angadipeta X Road, (M)Pedda Adiserla Pally, (D) Nalgonda, TS- 508243. Ph.no 9966650674
D87. VADTHYA SHANKAR S/o V. Varshya, age: 45years, Occ: Agriculture, R/o H.no.6-28, (V)Pavurala Gattu, (P)Vaddiptla, (M)Pedda Adiserla Pally, (D) Nalgonda, TS- 508243. Ph.no 9908105895
D-89. KOTLA JAGADEESH S/o Narayana.K, age: 36 years, Occ: Business, R/oH.no.5-87/1, Sagar Road,(Vill&M) Konda Mallepally, Dist. Nalgonda. TS-508243, Phone No.9705280144.
D-90. KADARI ANITHA W/o Ramaiah.K, age: 32 years, Occ: Business, R/o H.No. 1-1, (V) Rollakal, (P) Gudipally, (M) P. A. Pally, (D) Nalgonda, TS-508257, Ph no-7893258215
D-91. GATTU SRINIVASULU S/o. Narashima. G, age: 44years, Occ: Business, Ro H.no.5 111,(V&M)Pedda Adiserla Pally, (D)Nalgonda, TS-508243, Ph no- 9989738777
D-92. TAHSEEN HAJIRA W/o Mohd. Wajid Paasha, age:23 years, Occ: Housewife, R/o H.No. 7-52, Patanvadi, (V&M) Devarakonda, (D)Nalgonda, TS-508248
D-93. PATHLAVATH LASKAR S/o Ram Chandru , age:24 years, Occ: Agriculture, R/o H.No. 1-10, Pathlavatht thanda, (V&M) Konda mallepally, (D)Nalgonda, TS-508243, Ph no 9959737747
D-96. GURRAM VENKATESHWARLU S/o G. Venkataiah, age: 55 years, Occ: Business, R/o H.no. 12-94. (V) Ghanapuram X Road, (M)P. A. Pally, (D) Nalgonda, TS- 508257,Ph no.9959158449
D-97. BOLLU YADAIAH S/o Bollu Sathaiah, age: 27 years, Occ: Business, R/o H.no. 1-10, (V) Angadipeta, (M)P. A. Pally. (D) Nalgonda, TS- 508243, Ph no.- 9959696043
D-98. SAMRIN SULTHANA W/o Mohd. Javid, age:27 years, Occ: Housewife, R/o H.No. 7 52, Pathanvadi. (V&M) Devarakonda, (D)Nalgonda, TS-S08248
D-100. VOORE KRISHNAIAH S/o V.Sathaiah, age:51 years, Occ: Business, R/o H.no.17-165, Pragathi hills, (V) Meerpet, (M) Saroor Nagar, (D)RR Dist., TS-500097, Ph no- 9392312385
D-102. DHARMAPURAM RAVI S/o Rama Chandram, age:37 years, Occ: RTC driver, R/oH.No. 7-41, SC Colony, (V&M) Pedda Adiserla Pally, (D)Nalgonda, TS-508243, Ph no9704126942
D-103. THOTAKURI JYOTHI W/o Yadagiri, age: 29years, Occ: Housewife, R/o H.no.2-17,(V) Ghanapuram, (M) Pedda Adisela Pally, (D) Nalgonda, TS- S08257. Ph.no- 9848896857
D-104. VEERAMALLA KRISHNALAH S/o Pedda Mallaiah.V, age: 57years, Occ: Business,R/o H.no.1 5-63, (V&M) Devarakonda, (D) Nalgonda, TS- 508248.Ph.no- 9849400411
D-106. ESLAVATH VIJAYA W/o Balu, age: 32years, Occ: Agriculture, R/o H.no.1-1, (V) Keshamneni Pally, (M) P.A Pally, (D) Nalgonda, TS- 508257. Ph.no-9959374049
D-108. AMBOTHU LAKPATHI S/o A.Gajya, age:39 years, Occ: Agriculture, R/o HNo-1-10,(V)Rekya Thanda, (P)Devathpally, (M)Nampally, (D)Nalgonda, TS-508243. Ph no 8008939919
D-109. SARIKONDA MATTAM RAJU S/o Narsimha Raju, age:42 years, Occ: Business, R/o HNo-1-1, (V) Battugudem, (P) Vinjamooru, (M) Chinthapally, (D)Nalgonda, TS-508250. Ph no- 9440085 1 77
D-109, SEETHA BUGGAIAH S/o Parwathalu, age: 32 years, Occ: Agriculture, R/o 1-90/7, (V) Tirumalagiri, (Post) Dugyala, (M) P. A. Pally, (D)Nalgonda, TS-508243, Ph no 9441362269
D-111. KADIRA JAYAMMA W/o Mallaiah.K, age: 40 years, Occ: Agriculture, R/o H.No. 11, (V)Tirumalagiri, (Post) Dugyala, (M) P. A. Pally, (D) Nalgonda, TS-508243
D-112. JULURI RAMESH S/o Seethaiah, apge:30 years, Occ: Business, R/o HNo-1-11, (V) Khmmagudem, (P)Damerabheemana Palli, (M) Marrigudem, (D) Nalgonda, TS-508245. Ph no 9441032279
D-113. TERA SONALI REDDY D/o Tera Raghava Reddy, age: 27 years, Occ: Housewife, Ro #401, Haritha Enclave. Harithapuri Colony. Swamy Narayana Nagar, Gurramguda X Road, Hyderabad- 501510, Ph no. 9963301389
D-115. KASULA KUMARA S/o Veeraiah, age: 44 years, Occ: Business, R/o H.No. 2-67, Irwin (v), Madgula (M), R.R Dist-509321 Ph no- 9490219100
D-116. PASUNURI SHEKHAR S/O Jagadeshwara Chary, age: 37years, Occ: Business, R/o H.no.5-4/I6. (V&M) Konda Mallepally, (D) Nalgonda, TS- 508243.Ph.no-9490022969
D-117. VEERAMALLA GANESH S/o V Krishnaiah, age: 29 years, Occ: Business, R/o HNo 15-63. (V&M) Pedda Adiserla Pally, (D)Nalgonda, TS-508243,Ph no- 9848896857
D-119. ABBANONI SALAMMA W/o Krishnaiah, age:39 years, Occ: Agriculture, R/o HNo 1-13. (V)Angadipeta, (M) Pedda Adiserla Pally, (D)Nalgonda, TS-508243, Ph no- 9908979619
D-121. POTEM SRINU S/o Chinna Ramulu, age: 33 years, Occ: Agriculture, Rlo 7-84 , SC Colony, (V&M) Pedda Adeserla Pally, (D) Nalgonda, TS- 508243, Ph no- 9912147080
D-122. KOTLA JAGADEESH S/o Narayana.K, age: 36 years, Occ: Business, R/oH.no.5-87/1, Sagar Road,(Vill&M) Konda Mallepally, Dist. Nalgonda. TS-508243,Phone No.9705280 144
D-126. VIDIYALA NAGARAJU S/oV. Babu, age: 25 years, Occ: Business, R/o H.No. 14119, Subhash Road, (V&M) Devarakonda, (Dist) Nalgonda, TS- 508248
D-127. EKULAPALLY LAXMAMMA W/o Narsimha, age: 30years, Occ: Agriculture, Ro H.no.8-40, (V) Munimkhanigdem,(P) Palvai, (M)Gurrampode, (D) Nalgonda, TS- 508266. Ph no.-9177215837
D-128. MIRYALA ANJAN KUMAR S/o M.Venkataiah, age:27years, Occ: Business, R/o H.no.17-668, BNR Colony, (V&M) Devarakonda, (D)Nalgonda, TS-508248: Ph no8309760377
D-129. TALLOJU RAMACHARY S/o Somaiah.T, age: 44 years, Occ: Mechanic, R/o H.no.1 1,(V) Angadipeta X Road, (M)P. A. Pally, (D) Nalgonda, TS- 508243, Ph no.- 9705301604
D-130. RAMAVATH DAMODHAR S/o R.Ramja, age: 22years, Occ: Agriculture, R/o H.no.1-11, (V) Angadipeta Thanda, (M)P. A. Pally, (D) Nalgonda, TS- 508243. Ph.no 9912490095
D-131. ADPULA NAGARAJU S/o Venkataiah, age: 26 years, Occ: Agriculture, R/o H.No. 10-78, (V) Rollakal, (P) Gudipally, (M) P. A. Pally, (D) Nalgonda, TS-508257, Ph no 8340977517
D-132. RAMAVATH BIKSHAM S/o R.Ranija, age: 29 years, Occ: Agriculture, R/o H.no. 1 -1. (V) Angadipeta Thanda, (M)P. A. Pally. (D) Nalgonda, TS- S08243, Ph no,- 9000997992
D-134. SAPPIDI GANAPATHI REDDY S/o Krishna Reddy, age: 36 years, Oce: Business, R/o H.no. 1-11, (V)Mallapurajupalli, (M)Nampally, (D) Nalgonda, TS- 508373. Ph.no 9959158238
D-135. SAMUDRALA SANTOSH KUMAR S/o S.Lakshmi Narayana, age: 36years, Occ: Business. Ro H.no.1-24, (V) Gudipally. (M)P. A. Pally, (D) Nalgonda, TS- 508257.Ph.no 7732090456
D-136. RAMAVATH LALITHA W/o Nagesh.R, age: 29 years, Occ: Housewife, R/o H.no. 110. (V) Angadipeta thanda, (M)P. A. Pally, (D) Nalgonda, TS- 508243, Ph no,- 9704989892
D-138. AVULA ANJAIAH S/o Avula Lingaiah, age: 29years, Occ: Agriculture, R/o H.no.111,(V) Ghanapuram,(M)Pedda Adiserla Pally, (D)Nalgonda, TS-508257, Ph no- 9618563831
D-139. GATTU SRINIVASULU S/o Narashima. G, age: 43years, Occ: Business, R/o H.no.5 111, (V&M)Pedda Adiserla Pally. (D)Nalgonda, TS-508243, Ph no- 9989738777
D-140. KOLCHARAM ANUDEEP KUMAR S/o Hanumantha Chary, age: 28years, Occ:Private Employee, R/o H.no.1-5-104, (V&M)Zaheerabad, (D)Medak, TS-502220
D-141. KASOJU PAVANI W/o Anudeep Kumar, age: 23years, Occ: Housewife, R/o H.no.1223, beside Police station, Opp:Hanuman temple,(V&M)Amangal, (D)R.Reddy, TS-509321.
D-142. ESLAVATH RAVINDAR S/o Gopi.E, age: 20 years, Occ: Agriculture, R/o H.no.4-83,(V)Balya thanda, (M)Nampally, (D) Nalgonda, TS- 508243. Ph.no-8 106726992
D-143. MUNAVATH SRINU S/o Somla, age: 37years, Occ: Agriculture, R/o H.no.2-93,Pathurithanda, (V) Murpunuthala, (M) Chandampeta, (D) Nalgonda, TS- 508248. Ph.no 9553092476
D-144. RAMAVATH DASRU S/o R.Ramulu, age: 38 years, Occ: Agriculture, R/o H.no.4-75,Balyathanda, (V) Mustipally, (M) Nampally, (D) Nalgonda, TS- 508243. Ph no -9573318267
D-145. KETHAVATH SHIVA S/o Deshya.K, age: 34 years, Occ: Agriculture, R/o H.no. 1-7/1, (V)Chinnamunigal, (M)Nerudgommu, (D) Nalgonda, TS- 508248. Ph no -6305044358
D-146. RAMAVATH RAMESH Slo R.Kesya, age: 31 years, Occ: Agriculture, R/o H.no.4-77, (V) Mustipally, Balyathanda (M)Nampally, (D) Nalgonda, TS- 508243. Ph no -9573318267
D-147. RAMAVATH PARAMESH S/o R.Laxman, age: 23 years, Occ: Agriculture, R/o H.no.4-77, (V) Mustipally, Balyathanda (M) Nampally, (D) Nalgonda, TS- 508243. Ph no - 9573318267
D-148. MUNAVATH HANMANTHU S/o Yakul, age: 31 years, Occ: Agriculture, R/o H.no.I 11, (V) Munavath Thanda(M)P.A.Pally, (D) Nalgonda, TS- 508243. Ph no -9908066892
D-149. MUNAVATH RAVI S/o Mangya, age: 31 years, Occ: Agriculture, RJo H.no.1-11, (V&M)P.A.Pally, (D) Nalgonda, TS- 508243. Ph no -9908066892
D-150. RAMAVATH DANJYA S/o R.Badya, age: 43 years, Occ: Agriculture, R/o Hno.4-77,(V) Mustipally, Balyathanda (M)Nampally. (D) Nalgonda, TS- 508243. Ph no -8106596105
D-151. RAMAVATH PRA VEEN KUMAR S/o R.Keshya, age: 22 years, Occ: Agriculture, Ro H.no.4-77. (V) Mustipally, Balyathanda (M)Nampally. (D) Nalgonda, Ts- 508243. Ph no - 8106596105
D-152. KONDURU NARESH KUMAR S/o Chandramouli, age: 30 years, Occ: Business, R/oH.No-C-9. (V) G.Bheemanapally, (M) P.A pally (D)Nalgonda 508257,Ph no 9553987213
D-153. MYNAMPATI SWATHI W/o Ramesh Reddy, age: 23 years, Occ: Housewife, R/o H.No. 3-30/1, (V& M) Pedda Adeserla Pally, (D) Nalgonda, TS- S08243, Ph no- 8185080253
D-154. GOURU GOPAL S/o Laxminarsu, age: 40years, Occ: Agriculture, R/o H.no.1-180, (V) Mallapuram, (M)Pedda Adiserla Pally, (D) Nalgonda, TS- 508243.
D-155. SHAIK SAYYAD S/o Shaik Badesab, age: 37years, Occ: Agricultures, R/o H.no. 1 -11, (V) Polkampally, (M) Pedda Adiserla Pally, (D) Nalgonda, TS- 508243. Ph.no- 9963362887
D-156. VADLAPALLY PRAMOD REDDY S/o Chandra Reddy, age: 32years, Occ: Business, R/o H.no.1-11, (V)Angadipeta X Road, (M)Pedda Adiserla Pally, (D) Nalgonda, TS- 508243. Ph.no- 957325 1731
D-157. BODDUPALLI NAGESHWAR RAO S/o B.Naraiah, age: 30years, Occ: Agriculture, R/o H.no.1-11, (V)Pulicherla, (M)Peddavoora, (D)Nalgonda, TS-508266. Ph no: 9618120220, 8247693231
D-159. BANDARU KARUNA W/o Srinivasa Chakravarthy, age: 39years, Occ: Housewife, R/o H.no.3-11-115/1, (V) Veerannapet, (M&D)Mahbubnagar, TS-509001. Ph no - 9394542156
D-160. SHAIK JANI PASHA S/o Shaik Ali, age: 31 years, Occ: Teacher, R/o H.no,4259, Sagar road, (V) Halia, (M)Anumula, (D) Nalgonda, TS- 508377
D-161. VIDIYALA DHANUNJAIAH Slo Late. V Peddaiah, age: 55years, Occ: Business, R/o H.no.1-11, (V)Angadipeta X Road, (M)Pedda Adiserla Pally, (D) Nalgonda, TS- 508243. Ph.no- 9866510288
D-162. KOMANDLA SATHAIAH S/o Venkataiah, age: 29years, Occ: Agriculture, R/oH.no.I-1, (V) Dugyala, (M)Pedda Adiserla Pally, (D) Nalgonda, TS- 508243.
D-164. BODDUPALLI NAGESHWAR RAO S/o B.Naraiah, age: 29years, Occ: Agriculture.R/o H.no. 1-11. (V)Pulicherla, (M)Peddavoora, (D)Nalgonda, TS-508266. Ph no- 9618120220
D-165. BOLIGORLA BALESH S/o Pedda Karaiah, age: 32years, Occ: Agriculture, R/o H.no. 1-1, (V&M)Pedda Adiserla Pally (D)Nalgonda, TS-508243
D-166. KOLCHARAM ANUDEEP Private Employee, KUMAR S/o Hanumantha Chary, age: 28years, Occ: R/o H.no. -5-104. (V &M)Zaheerabad, (D)Medak, TS-502220
D-167. KASOJU PAVANI W/o Anudeep Kumar, age: 23years, Occ: Housewife, R/o H.no.12 23, beside Police station, Opp:Hanuman, temple,.(V&M)Amangal, (D)R.Reddy, TS-509321.
D-168. KOMIRE VENKATAMMA W/o Chandraiah, age: 52 years, Occ: Housewife, R/o H.no.I-1.(V) SingarajulPally, (M)P. A. Pally, (D) Nalgonda, TS- 508257,Ph no- 9542887355
D-169. GUNREDDY RAHINI S/o Naresh Reddy, age: 25 years, Occ: Housewife, R/o H.no.3 87. (V) Gudipally. (M)P. A. Pally, (D) Nalgonda, TS- 508257.
D-171. ANDUGULA YADAMMA W/o Muthyalu, age: 36years, Occ: Housewife, R/o H.no.1 1/3. (V&M)Konda Mallepally, (D) Nalgonda, TS- 508243.
D-172. TELUKUNTLA RAMESH S/o T.Narsimha, age: 55years, Occ: Business, R/o H.no.1 11,)Chamalapally, koppole (M)Nampally, (D) Nalgonda, TS- 508256, Ph no.-9441658502
D-173. RAMAVATH SUSHILA W/o Ravi, age: 48years, Occ: Housewife, R/o Hno.1-9, Pilligundla Thanda, (V) Dugyala, (M)Pedda Adiserla Pally, (D) Nalgonda, TS- 508243.
D-175. VASKULA SRINU S/o Ramulu. V, age:43 years, Occ: Agriculture, R/o H.No. 1-1, (V) Azamapuram,(M) Pedda Adiserla Pally, (D)Nalgonda, TS-508243
D-176. VADTHYA ROJA W/o Nagesh, age: 21 years, Occ: Agriculture, R/o H.no.6-15,Ramdas Thanda H/o(V)Peddapuram, (M)Nampally, (D) Nalgonda, TS- 508373.
D-177. PASHYA HARIKA W/o P.Harish Reddy, age:34years, Occ: Housewife, R/o H.no.20138, (V)Maghdoom Nagar, (M) Huzurnagar, (D)Nalgonda, TS-508204. Ph no-7396983 143
D-178. AKUTHOTA JANGAIAH S/o Rama Chandraiah, age:S9years, Occ: Business, R/o H.no.10-47/1, (V) Venkateshwar Nagar, Mall, (M) Chintapally, (D)Nalgonda, TS-508245
D-180. MUNAVATH SRINU S/o Somla, age: 37years, Occ: Agriculture, R/o H.no.2-93,Pathurithanda, (V) Murpunuthala, (M) Chandampeta, (D) Nalgonda, TS- 508248. Ph.no 9553092476
D-181. ESLAVATH SHARADA W/o Basha.E, age: 32 years, Occ: Agriculture, R/o H.no.483, (V)Balyathanda, Mustipally, (M)Nampally, (D) Nalgonda, TS- 508243.
D-183. KUDIKILLA SUNANDA W/o Goverdhan, age: 38 years, Occ: Housewife, R/o H.no.1-20, (V&M) Pedda Adeserla Pally, (D) Nalgonda, TS-508243
D-186. MARAPAKALA CHENNAIAH S/o MDurgaiah, age: 24years, Occ: Agriculture, R/o H.no.2-69, (V), Azmapuram, (M)Pedda Adiserla Pally, (D)Nalgonda, TS-508243.
D-187. MUNAVATH SRINU S/o M.Bichya, age: 32years, Occ: Agriculture, R/o H.no.1-9, Narlagatanda, (V) Vaddipatla, (M)Pedda Adiserla Pally, (D) Nalgonda, TS- 508243.
D-188. AMBOTHU MAHENDHAR S/o Hemu, age: 22years, Occ: (V) Agriculture, R/o H.no. 1-2, Tenepalli Thanda. (M) Gurrampode. (D) Nalgonda, TS- 508256.
D-189. KETHAVATH VIJAYA W/o Harilal, age: 32years,Occ: Agriculture, Ro H.no.1-11, Mulla Thanda H/o,(V)Azmapuram, (M)Pedda Adiserla Pally, (D) Nalgonda, TS- 508243.
D-190. RAMAVATH DASRU S/o R.Shukra, age: 32 years, Occ: Agriculture, R/o H.no. 1-1, (V) Yarragunta tanda, Aznnapuram, (M) P A Pally, (D) Nalgonda, TS- 508243. Ph no 8066891604
D-191. RAMAVATH RAMMURTHY S/o RamKoti, age: 35years, Occ: Agriculture, R/o H.no. 1-1.(V) Keshamneni Palli, (M)Pedda Adiserla Pally, (D) Nalgonda, TS- 508257.
D-192. PERLA SURESH S/o Chinna Ramulu, age: 30years, Occ: Agriculture, Rlo H.no.710/1, SC Colony (V&M)Pedda Adiserla Pally, (D) Nalgonda, TS- 508243.
D-194. KHAMMAM KARNAMMA W/o Jagan Mohan Reddy, age: 27years, Occ:Agriculture, R/o H.no. 1-1, (V) Kona Mekulvarigudem, (MP. A. Pally, (D) Nalgonda, TS 508243. Ph no-9704126825
D-195. MERAVATH DEVI W/o Balu naik, age: 27years, Occ: Agriculture, R/o H.no.4-216/2, (V)Thummuru kota, (M)Rentachinthala, (D)Guntur, AP-522421.
D-196. RAMAVATH LAXMI W/o R.Jailal age: 31years, Occ: Housewife, Ro H.no.1-1,Paluguthanda H/o.(V)Vaddipatla, (M)Pedda Adiserla Pally, (D)Nalgonda, TS-508243
D-197. YELGAPURI VALLAPU REDDY S/o Venkateshvwar Reddy, age: 50years, Occ: Agriculture, R/o H.no.3-55/1, (V) G.Bheemanapally (M)P.A.Pally, (D) Nalgonda, TS- 508257.
D-198. VADLAPALLI VIDYASAGAR REDDY S/o Narasimha Reddy, age: 33 years, Occ: Agriculture, Ro H.no.57, Nadimbavi Gudem H/o, (V) Gudipally, (M)P. A. Pally, (D) Nalgonda, TS- 508257.
D-199. RAMAVATH RAGHU S/o Sakriya Naik, age: 25years, Occ: Driver, R/o H.no.1-11, Pulugu Thanda H/o (V) Vaddipatla, (M)Pedda Adiserla Pally, (D) Nalgonda, TS- 508243.
D-200. CHERUKU SANJEEVA S/o Srinivasulu, age: 25years, Occ: Agriculture, R/o H.no.1 25, (V) Pogilla, (M) Chandampet, (D) Nalgonda, TS- S08248. Ph.no- 9966344630
D-201. CHERUKU ANJANEYULU S/o Srinivasulu, age: 22years, Occ: Agriculture, Rlo H.no.1-25, (V) Pogilla, (M) Chandampet, (D) Nalgonda, TS- 508248. Ph.no- 99592703552
D-203. THULLA MALLAMMA W/o Krishnaiah, age: 41 years, Occ: Housewife, R/o H.no. 11, (V) Angadipeta X Road, (M)P. A. Pally, (D) Nalgonda, TS- 508243
D-204. RAMAVATH RAGHU S/o Sakriya Naik, age: 25years, Occ: Driver, R/o H.no. 1-11. Pulugu Thanda H/o (V)Vaddiptla, (M)Pedda Adiserla Pally, (D) Nalgonda, TS- 508243.
D-205. KOMANDLA PARWATHAMMA W/o Sriramulu, age:46 years, Occ: H.No. 1-2. Housewife, R/o (V) Dugyala,(M) Pedda Adiserla Pally, (D)Nalgonda, TS-508243
D-206. DARAM PARWATHAMMA Wlo D.Achalu, age: 36 years, Occ: Housewife, R/o H.no.1 -1I. (V) Kanchanapally. (M&D) Nalgonda, TS- 508001.
D-207. ADPULA JYOTHI W/o Shekar, age: 21years, Occ: Housewife, R/o H.no.10-78, (V) Rollakallu, (M) P.A.Pally, (D)Nalgonda, TS-508257.
D-209. PUTTAPAKA YADAGIRI S/o Pedda Venkaiah, age: 36years, Occ: Agriculture, R/o H.no. 1-105. (V) Vaddipatla, (M) Pedda Adiserla Pally, (D) Nalgonda, TS- 508243.
D-210. MUNDLA YADAGIRI S/o Buchaiah, age: 31 years, Occ: Agriculture, R/o H.no. 1-11,(V) Gudipally, (M)P. A. Pally, (D) Nalgonda, TS- 508257
D-211. SIRRA RAMANA W/o Raghuma Reddy, age: 34 years, Occ: Housewife, RJo 5-03,(V&M) Pedda Adeserla Pally, (D)Nalgonda, TS- 508243. Ph no- 9963902719
D-212. VANKUNAVATH MOHAN S/o Shankru, age: 27years, Occ: Agriculture, R/o H.no. 11, (V) Peddamunigal, (M)Neradugommu, (D) Nalgonda, TS- 508248.
D-213. ITIKALA SHANTHI W/o Venkanna.I, age: 41 years, Occ: Housewife, R/o H.No. 20292, (V) Eedulaguda, (V&M) Miryalaguda, (D) Nalgonda, TS-508207
D-214. NATHALA LALITHA W/o Venkat Reddy, age: 31 years, Occ: Housewife, R/o H.no.13-164/A, Kamala Nagar, (M)Ghatkesar, (D) R.R Dist., TS- 500062.
D-215. VANKUNAVATH KUMAR S/o Shankru Naik, age: 21years, Occ: Agriculture, R/o H.no.2-31, (V) Peddamunigal, (M) Neradugommu, (D) Nalgonda, TS- S08248.
D-216. PALLA ASHOK REDDY S/o Paravath Reddy, age: 45years, Occ: Agriculture, R/o H.no.2-69, (V) Padamatpally, (M) Devarakonda, (D) Nalgonda, TS-508248.
D-217. PALLA BHASKAR REDDY S/o Paravath Reddy, age: 41 years, Occ: Agriculture, R/o H.no.2-69, (V) Padamatpally, (M) Devarakonda, (D) Nalgonda, TS-508248.
D-218. KADARI NIRMALA W/o K.Srinu, age: 28years, Occ: Housewife, R/o H.no. 1-11, (V) Rollakallu,(M)Pedda Adiserla Pally, (D)Nalgonda, TS-508257. Ph no-9106471985
D-219. THOTAKURA LAXMAMMA W/o Chinna Venkataiah, age: 36years, Oce: Housewife, R/o H.no. 1-11, (V)Ghanpuram, (M)P.A.Pally, (D)Nalgonda, TS-508257.
D-220. SINGAM VENKATESHWARLU S/o Chandraiah, age: 46years, Occ: Agriculture, R/o H.no.1-11, (V) G. Bheemanapally, (M) Pedda Adiserla Pally, (D) Nalgonda, TS- 508257.
D-221. RAMAVATH PADMAW/o Amar Singh, age: 31years, Occ: Housewife, R/o H.no.111, (V)Yarragunta thanda, Azmapuram, (M)Pedda Adiserla Pally, (D) Nalgonda, TS- 508243.
D-222. NETHALA RENUKA W/o Sreenaiah.N, age: 35years, Occ: Housewife, R/o H.no. 145/B, Venkataramana Colony, Hasthinapuram, Sarlor Nagar, Hyderabad,TS- 500070.
D-223. TERA KARUNA S/o Tera Baskar Reddy, age: 49years, Occ: Housewife, Ro H.no.1160/90, Manasa Vihar, (V&M) Marrigudem, Nalgonda Town & Dist,. TS -508001. Ph no 9848190813
D-224. VADDIREDDY SNEHALATHA REDDY W/o Gaddam Vishwanth reddy, age:26 vears, Occ: Housewife, R/o H.no.1-6-16/3, New Maruthi Nagar, 3rd Bustop, Chaitanyapuri, P&T Colony, Saroor Nagar, Hyd. TS- 500060.Ph no-8019001186
D-225. VADLAPALLI MADHAVI W/o Narotham Reddy, age: 36years, Occ: Housewife, R/o H.no.8-64, Nadimbavi gudem H/o (V) Gudipally, (M)P. A. Pally, (D) Nalgonda, TS- 508257.Ph.no- 9701338180.
D-226. MAHESHWARAM RAVINDHAR S/o Sataiah, age: 51 years, Occ: Driver, R/o H.No. 1-93/12, (V&M) Pedda Adeserla Pally, (D) Nalgonda, TS -S08243. Ph no- 9866321910
D-227. VADLAPALLI SANJEEVA REDDY S/o Venkat Reddy, age: 56years, Occ: Agriculture, Rlo H.no.73-8-68, Nadimbavi gudem Ho (V) Gudipally, (M)P. A. Pally, (D) Nalgonda, TS- 508257. Ph.no- 9000121790
D-228. SANKABUDDI SHANKARAIAH S/o Narsimha, age: 29years, Occ: Agriculture, R/o H.no.1-1/2, (V) Ghatlamallapally, (M)Nampally, (D) Nalgonda, TS- 508373. Ph.no: 9618886288
D-229. THOTAKURI BUCHAMMA W/o Venkataiah, age: 31years, Occ: Housewife, R/o H.no.1-1, (V) Ghanapuram, (M) P.A.Pally (D) Nalgonda, TS- 508257. Ph.no- 9440472544
D-230. MARAMONI MUTHYALU S/o N.Ramaiah, age: 46years, Occ: Agriculture, R/o H.no.1-11, (V) Rollakallu, (M)Pedda Adiserla Pally, (D)Nalgonda, TS-508257, Ph no 9959983324
D-231. VADLAPALLI JYOTHI W/o Venkat Reddy, age: 31 years, Occ: Housewife, R/o H.no.1-11, Nadimbavi Gudem, (V) Gudipally, (M)P. A. Pally, (D) Nalgonda, TS- 508257. Ph no-9885864217
D-232. KARRE ANAND S/o Gabriyal.K age: 47years, Occ: Business, R/o H.no.1-1, Sagar Road, Vijaya mari church, (V) Kondamallepally. (M) Devarakonda, (D) Nalgonda, TS-S08243. Ph. no- 901018656
D-233. ABBANONI KRISHNAIAH Slo Ramulu, age: 41years, Occ: Business, R/o Hno.1-11, (V)Angadipeta X Road, (M)Pedda Adiserla Pally, (D) Nalgonda, TS- 508243. Ph.no: 9908979619
D-234. GORLA PRAMILA W/o (V) Jinnaichinta, Lingaiah, age: 50years, Occ: Housewife, R/o H.no.4-50/A, (P) Thanedarpally, (M) Gurrampode, (D) Nalgonda, TS- 508256. Ph no 8790456088
D-235. KURELLA INDRA CHARY S/o Narsimha Chary, age: 35years, Occ: Swarnakari, R/o H.no.21-122, Budaga Jagla Colony, (V&M) Devarakonda, (D) Nalgonda, TS- 508248. Ph.no 9849526991

Where as the above named plaintiff has instituted a suit against you and other seeking the relief of declaration of title and recovery of possession and rectification of wrong entries in revenue records, you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material question relating to the suit on **31st day of January 2025 at 10-00 O clock** in the per-noon before above court to answer the claim and as the day fixed for your appearance is appointed for the final disposal of the suit. On your failure to appear the matter will hear and determined in your absence.

(By order of the Hon'ble court)

VOOTKURI SURENDHAR REDDY
ADVOCATE BA., LLB.
H.No. 6-1-225, Nelhajt Nagar, Ramgiri,
NALGONDA-508 001.
Cell: 9948092479, 7396079549

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి
మంగళవారం | జనవరి 28, 2025 | www.navatelangana.com

గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

నవతెలంగాణ-మర్రిగూడ



గ్రామానికి ఒక సేవకుడిలా గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకులు పులిమామిడి నర్సిరెడ్డి అన్నారు.రూ. 5లక్షలు తన సొంత ఖర్చులతో గ్రామంలోని పలుచోట్ల నాలుగు బోర్లు వేయించి సోమవారం రెండు బోర్లకు మోటర్లు ఫిట్ చేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో తన సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్,మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్,గ్రామ పెద్దలు, మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు,తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

మండలంలోని ఔరవాణి గ్రామంలో వారం రోజుల క్రితం అనారోగ్యంతోమరణించిన ఇందిరమ్మ కమిటీ మెంబర్ జగాల్‌మాతృమూర్తి ముప్పిడి లక్ష్మమ్మ, మాజీ వార్డ్ మెం బర్ బొప్పని రఘు వాళ్ళ నానమ్మ బొప్పని పార్వతమ్మ (డీలర్) కుటుంబాలకు సోమవారం ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో జిల్లా కాంగ్రెస్ నాయకులు నీరుడు అశోక్ రెడ్డి ,చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీరుడు రాంరెడ్డిల ఆధ్వర్యంలో ఇరు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5వేల ఆర్థిక సహాయం నడిగోటి శేఖర్ ,సింగం నరసింహ ,ముక్కాముల నాగరాజు చేతుల మీదుగా చేశారు. కార్యక్రమంలో ముక్కాముల శంకర్ జక్కలి గణేష్ దాసోజు నరసింహ చారి సింగం పోల్ రాజ్, బొప్పని సుమన్, నరేందర్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ- మిర్యాలగూడరూరల్



ఉత్తమ తహసీల్దార్ గా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు పొందిన మిర్యాలగూడ తహసీల్దార్ హరిబాబును సోమవారం సమాచార హక్కు వికాస సమితి మిర్యాలగూడ మండల అధ్యక్షులు ఎండీ కలీమ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. విధి నిర్వహణలో నిబంధనల పాటిస్తూ నిక్కచ్చిగా వ్యవహరించడంతో పాటు పౌర సేవలు అందించడం పట్ల వారు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం డీ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మబంధు ద్వారా అన్నదానం

నవతెలంగాణ -పెద్దవూర



బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి అంత్యక్రియలు అనంతరం ఆత్మబంధు ద్వారా ప్రతి నిరుపేదకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. అందులో భాగంగా సాగర్ నియోజకవర్గంలోని అంగోతు బదిలీ తిరుమలగిరి సాగర్ మండలం తూటిపేట తండా,బూసిపల్లి వెంగమ్మ కొంపల్లి,కొండా వెంకయ్య అనుముల మండలం శ్రీనాథపురం,వన్నారి సక్కుబాయి త్రిపురారం మండలం బెజ్జికల్,లోమృతి చెందారని తెలియగానే వారి కుటుంబాలకి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మబంధు కార్యక్రమంలో భాగంగా ఒక్కొక్క కుటుంబానికి 100 చొప్పున భోజనాలు పంపిచారు..ఈసందర్భంగా పాండు రంగారెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాలకు, నిరుపేద కుటుంబాలకు ఆత్మబంధు ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించవలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆక్యుపంచర్, న్యాచురోపతి వైద్య శిబిరం

నవతెలంగాణ- చిట్యాల

చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం కాస్మిక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆక్యుపంచర్ అండ్ నాచురోపతి వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు .అనంతరం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కైసర్ సబిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏపూరు గ్రామస్తులు గుమ్మి వెంగళ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఆక్యుపంచర్, నాచురోపతి వైద్య విధానం అల్లోపతి వైద్య విధానం ల మధ్య తేడాను విద్యార్థులకు వివరించారు . ఈ కార్యక్రమంలో ఆక్యు పంచర్ హీలర్స్ సబ్బుం నరేందర్, ప్రతిమ, బిందుమతి, జ్ఞాన ప్రసూన, లక్ష్మి, తరుణి ,పాఠశాల ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్రారెడ్డి ,వహీద్ ,నరసయ్య, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

రైతు మహా ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ -పెద్దవూర

నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు మహా ధర్నాను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జటావత్ రవి నాయక్ పార్టీ శ్రేణులకు పిలువు నిచ్చారు. సోమవారం మండల కేంద్రం లో మాట్లాడుతూ నేడు నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ దగ్గర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు, కేటీఆర్ మహాధర్నా కార్యక్రమాన్ని కి హాజరవుతున్నందున మండలం నుండి అత్యధిక సంఖ్యలో ప్రతి గ్రామపంచాయతీ నుండి రైతులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర యువ నాయకులు రమావత్ శ్రీకర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు రమావత్ హరినాయక్,మండల నాయకులు జిల్లా కొండలు, మండల నాయకులు శంకర్,మండల యువ నాయకులు జటావత్ రాజశేఖర్,అశోక్ నాయక్,తరి వెంకన్న, సీనియర్ నాయకులు మంజి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రైతు మోసాలపై మంగళవారం నల్లగొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే రైతు మహాధర్నా విజయవంతం చేయాలని మాజీ జడ్పీటీసీ తరాల బలరాములు అన్నారు. సోమవారం కట్టంగూర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఇచ్చిన హామలను అమలు చేసి ఆదుకున్న ఘనత కేసీఆర్ కే దక్కుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజలు, రైతుల ప్రక్షాన పోరాడుతుందని, పార్టీ నాయకులు, కార్యకర్తలకు రైతు మహాధర్నాకు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ్మా నాయకులు పెద్ది బాలనర్సయ్య, అంతటి శ్రీను, నోముల వెంకటేశ్వర్లు, పోగుల నర్సింహ్మా, రెడ్డిపల్లి మనోహర్ పాల్గొన్నారు.

ఘనంగా ఎలక్ట్రీషన్ డే

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

పట్టణ కేంద్రంలో ఎలక్ట్రీషన్ డే సందర్భంగా సోమవారం స్థానిక ఎలక్ట్రీషన్ల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, సట్టు సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్, ఎలక్ట్రీషన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బోడ వెంకన్న, బెల్లి దశరథ, అధ్యక్షులు మర్రి యాదగిరి, ఉపాధ్యక్షులు కనకారావు, కోశాధికారి కొప్పు అంజన్ గౌడ్, రవి, రఘు ,అజయ్ ,శ్రీనివాస్ రెడ్డి ,పీర బాబు, శ్రవణ్ కుమార్ జగదీష్ చారి ,చంద్రశేఖర్, పిచ్చిరెడ్డి మహేష్ ,చిరంజీవి పాల్గొన్నారు.

టీజీఎన్ఎస్‌పిడబ్ల్యూ సిఈ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శుల నియామకం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని తెలంగాణ నాగార్జునసాగర్ డ్యాం వర్క్ చార్జెడ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టిజిఎన్ఎస్ సిడబ్ల్యూ సిఈఏ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ఎం రాజా, కార్యదర్శిగా శంకరయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాదరావు, నర్సింహారావు, జి రవి, చంద్రకళ, నూర్జహాన్, కృష్ణకుమారి, హజమ్మతులు, ఎన్విరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించనున్న లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం నందికొండ మున్సిపాలిటీ లో అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్రం, శ్యామ మాదిగ, పెరికె శ్రీను మాదిగ, మంద కిషోర్, గణేష్, వెంకటేష్, రమణ, గోపాల దావీదు,కృష్ణ కుమార్, పెంచలయ్య, వెంకటేశ్వర్లు, నాగేందర్, వెంకటి, పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి

నవతెలంగాణ-నకిరేకల్

సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ ఎస్ కే జమీరుద్దీన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల శాఖ అధ్యక్షులు వంటల ఆనంద్ బాబు, ప్రధాన కార్యదర్శి చిక్కుల సుధాకర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కప్పల యాదయ్య, మండల అసోసియేట్ అధ్యక్షులు ఒట్టే సైదులు, నాయకులు పొడిచేటి శంకర్, ముజీబ్ తదితరులు ఉన్నారు.

కొండమల్లేపల్లి : సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్‌టీయూ టీ ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఏరుకొండ అంజయ్య, శివప్రసాద్ రెడ్డిలు కోరారు.. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు జాన్ నాయక్, అశోక్ కుమార్, జిల్లా నాయకులు యాదయ్య, ప్రవీణ్ కుమార్, శ్రీదేవి, మండల నాయకులు వెంకట్ రెడ్డి, రవికుమార్, బాలాజీ ,విమల, సువర్ణ, అనురాధ, కవిత, శోభారాణి, స్వాతి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిట్యాల : సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి , పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో సోమవారం మండల నాయబ్ తహశీల్దార్ విజయ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల శాఖ అధ్యక్షులు కంచరకుంట్ల సుధాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కోమటి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బచ్చులు కేంద్రరెడ్డి పల్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, అంబటి సత్తయ్య, నేలపట్ల సైదులు, చిరుమర్తి శంకర్,విజయలక్ష్మి, కైలాసం, వెంకటేశ్వర్లు శారద సతీష్ కుమార్ చైతన్య మహేశ్వరి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల హక్కుల కమిషన్ సభ్యులు పాసుగోటి అంజన్ రావు,ఎంఈఓ బిట్టు శ్రీనివాస్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కళా శ్రీనివాస్ తో కలిసి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదావత్ లచ్చి రామ్ సోమవారం ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్,డైరీని ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు గ్యార వెంకటేష్,ప్రధాన కార్యదర్శి ధనావత్ బాలాజీ,ఉపాధ్యక్షులు వి. హెచ్.రాజు,కోశాధికారి పెరుమల్ల ఉపేందర్,సభ్యులు మాస బాలరాజు, సభావాత్ వెంకట్ కుమార్ నాయక్,ఎల్. యాదయ్య,అశోక్,యాదయ్య,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్

నిరుపేద కుటుంబాల చెందిన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఫెయిత్ బంజారా ఆశ్రమ చైర్మెన్, సామాజిక వే దీరావత్ హన్మనాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం బాధితులతో కలిసి సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిపురారం మండలానికి చెందిన అందురాలు రాములమ్మ, అంకారావు. శివయ్య. కోటయ్య. జయమ్మ సాలమ్మ. ఈదయ్య. లలిత. పి లలిత. పద్మ లు గతంలో అనేక పర్యాయాలు ఇళ్ల స్థలాలు. రేషన్ కార్డులు కు దరఖాస్తులు చేసుకున్న ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరుపేద కుటుంబాలకు చెందిన బాధితులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. ఈ విషయమై స్పందించిన సబ్ కలెక్టర్ పేదలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

మోచి కుల సంఘం, ఫుట్వేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల సమగర మోచి కుల సంఘం ,ఫుట్వేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. సమగర కుల మండల అధ్యక్షులుగా మాస జగన్, ప్రధాన కార్యదర్శిగా దొంతుల నవీన్ కుమార్, కోశాధికారిగా చంద్రగిరి శివ మదన్, ఆర్గనైజర్ సెక్రెటరీగా తుంగతుర్తి వెంకటేష్ ,ఫుట్వేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా చంద్రగిరి రవికుమార్ , ప్రధాన కార్యదర్శిగా మాస సత్యనారాయణ లనుఎన్నుకున్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాస శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు మాస రమేష్, దొంతుల జంగయ్య ,కానుకుర్తి వెంకటయ్య, మాస నరేష్ ,చంద్రగిరి దుర్గేష్, బెదరకోట శంకరయ్య, కానుకుర్తి ఎల్లమ్మ అలిసేరి విజయ, మాస అండాలు తదితరులు పాల్గొన్నారు.

కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ కార్పెంటర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని సోమవారం విశ్వకర్మ కమ్యూనిటీ హాల్ లో ఆ సంఘం ఎన్నికల అధికారులు చౌడోజు వెంకటేశ్వర్లు, తాటికొండ సత్యనారాయణ సమక్షంలో ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడిగా దిగోజు వెంకటాచారి,ఉపాధ్యక్షులు తాడోజు నాగార్జునచారి, కార్యదర్శి గడిగోజు విశ్వజ్ఞాచారి చారి, సహాయ కార్యదర్శి తుంగతుర్తి నర్సింహాచారి, కోశాధికారిగా పగిడోజు మహేంద్ర చారి, గౌరవ అధ్యక్షులుగా తాటికొండ లక్ష్మయ్య, గడసోజు నరసింహాచారి,మోరోజు ధనుంజయ్యచారి, మోపూరి చంద్రమౌళి, కార్యవర్గ సభ్యులు కె.సైదాచారి, జి.సతీష, యం.బ్రహ్మచారి,జి జి.రవీంద్రచారి, ఉపేందరచారి, కె.బ్రహ్మచారి యం.జలెందరచారిలను ఎన్నుకున్నారు.

పోలీస్ శాఖ మిషన్ పరివర్తన్ - యువతేజం కబడ్డీ పోటీలు

● **ఎస్పీ శరత్ చంద్ర పవార్**

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ - యువతేజం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ యువత యొక్క క్రీడా నైపుణ్యాలు పెంపొందించేందుకు గాను కబడ్డీ క్రీడలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ.శరత్ చంద్ర పవార్ తెలిపారు. సోమవారం జిల్లా కార్యాలయం లో కబడ్డీ పోటీల సంబంధించి పోస్టర్ విడుదల చేశారు . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆసక్తి గల గ్రామీణ యువకులు తమ యొక్క టీం సభ్యుల పేర్ల జాబితాను సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఫిబ్రవరి 2 లోపు నమోదు చేసుకోగలరని పేర్కొన్నారు. ఫిబ్రవరి 03- నుంచి 09- వరకు మండల స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. గెలుపొందిన అభ్యర్థులకు మొదటి బహుమతిగా 5000 రూపాయలు ద్వితీయ బహుమతి గా 2500 రూపాయలు తృతీయ బహుమతిగా 1500 రూపాయలు బహుకరించబడును. అని ప్రకటించారు. మండల స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు ఫిబ్రవరి 10 నుంచి 16 వరకు డివిజన్ , జిల్లా స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. డివిజన్ స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు ప్రథమ బహుమతిగా 10000 రూపాయలు, ద్వితీయ బహుమతి గా 5000 రూపాయలు, తృతీయ బహుమతిగా 2500 రూపాయలు బహుకరించబడును. అని ప్రకటించారు. డివిజన్ స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు జిల్లా స్థాయిలు పోటీలు నిర్వహించనున్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు మొదటి బహుమతిగా గా 25000 రూపాయలు,ద్వితీయ బహుమతిగా 15000 రూపాయలు, తృతీయ బహుమతిగా 10000 రూపాయలు బహుకరించబడును.కావున జిల్లా యువకులు ఉత్సాహంగా పాల్గొనగలరని సూచించారు. .ఈ కార్యక్రమంలో ఎస్పి డియస్పి రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు,2 టౌన్ సిఐ రాఘవరావు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి


నవతెలంగాణ -కొండమల్లేపల్లి

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్సై పి. మౌనిక అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలోని శ్రీ వాసవి మాత కన్యకా పరమేశ్వరి దేవాలయ ఫంక్షన్ హాల్ లో వాహనదారులకు, డ్రైవర్లకు, యువకులకు, విద్యార్థులకు, గ్రామ ప్రజలకు ఏర్పాటు చేసినటువంటి అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు బాధ్యత పాటించాలని వాహనాలను నడపాలని పోలీసుల నియమ నిబంధనలు పాటించి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. వాహనాలను అతివేగంగా నడప రాదని వాహనాల నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని ప్రమాదాలు జరగకుండా వాహనాలను నడపాలని అన్నారు. ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణ నష్టం జరిగితే వారి కుటుంబాలు వీధి బారిన పడతాయని రోడ్డు ప్రమాదాల నియమ నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా వాహనాలను జాగ్రత్తగా నడపాలని సూచించారు. ప్రతి గ్రామంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రతి వాహనదారుడు, డ్రైవర్ పోలీసులు సూచించినటువంటి నియమ నిబంధనలు పాటించాలని లేనియెడల అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాయని నిబంధనలు పాటించి నటువంటి వాహనదారులకు చలాన్లతో పాటు కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనంజయ గౌడ్, ఎస్. రామ్మూర్తి, డి టి ఆర్ బి మరియు పోలీస్ కళాబృందం 500 మందికి పైగా ప్రజలు ఇతర వాహనదారులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

కేశవరావు జాదవ్ పురస్కారాన్ని అందుకున్న జర్నలిస్ట్

నవతెలంగాణ-మర్రిగూడ

హైదరాబాదులోని నారాయణగూడ భారత్ డిగ్రీ కళాశాలలో ఆదివారం తెలంగాణ అమరుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో



ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ 92 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవరావు జాదవ్ పురస్కారాలను అందజేశారు. మండలంలోని సీనియర్ జర్నలిస్ట్ కుక్కడపు ముత్యాలు ను అమరుల ఆశయ సాధన సమితి రాష్ట్ర కమిటీ శాలువాతో సన్మానించి పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం,సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి,విమలక్క,సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం,ఉమ్మడి నల్లగొండ జిల్లాల అధ్యక్షులు కొలుకులపల్లి యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

నిరంతర పరిశోధనలు, ప్రచురణలు విశ్వవిద్యాలయ ప్రగతికి కొలమానాలు

ఆచార్య డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకురాలు ఆచార్య మిట్టపల్లి వసంత అడ్వాన్సస్ ఆఫ్ టుహేటి రిల్ అండ్ హెట్రీ హేట్రి అల్కి క్వినా జోలిన్ మూలకం విశిష్టతలు వినియోగంపై సమీక్ష గ్రంథాన్ని శనివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లో మేలైన పరిశోధనలు, ప్రచురణలు జరగాలని సూచించారు ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి ఓ ఎస్ డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి డాక్టర్ ప్రశాంతి, ఆచార్య రేఖ ఆచార్య సరిత పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఎద్దు మృతి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

విద్యుద్ఘాతంతో ఎద్దు మృతిచెందిన ఘటన మండలంలోని ఎల్లాపురం తండా గ్రామపంచాయతీ ఆవాస గ్రామంలో సోమవారం జరిగింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. చొక్కలం తండాలో కుర్ర గణేష్ ఎడ్ల పందాలు తీసుకొచ్చిన ఎద్దు సోమవారం ఉదయం పొలంలోఉన్న బావి వద్ద మేత మేస్తూ బావికి ఆనుకొని ఉన్న మోటర్ కరెంటు వైరు పై కాలు పెట్టింది. దీంతో విద్యుద్ఘాతానికి గురై ఎద్దు బావిలో పడిపోయి మృతి చెందింది. కొన్ని నెలల క్రితం వ్యవసాయానికి , ఎడ్ల పందాలకు కోసం రెండు ఎడ్లను రూ.2,80,000 పెట్టి కొనుగోలు చేశానని తెలిపారు.చనిపోయిన ఎద్దు ఖరీదు రు 1,40,000 లని తెలిపారు. తనను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

పిచ్చయ్య మృతికి నివాళి

నవతెలంగాణ-నకిరేకల్

మున్సిపాలిటీ పరిధిలోని 5 వ వార్డుకు చెందిన గాదె పిచ్చయ్య మృతి చెందారు. సోమవారం మృత దేహాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజిత-శ్రీనివాస్ గౌడ్ సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

ముగిసిన మున్సిపాలిటీల పాలకవర్గం. పదవీకాలం

మున్సిపల్ చైర్మన్ స్థానంలో ప్రత్యేక అధికారులుగా అడిషనల్ కలెక్టర్లు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 18 మున్సిపాలిటీలు

నవ తెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి నల్లగొండ జిల్లా అయినా నల్లగొండ సూర్యాపేట భువనగిరి యాదాద్రి జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉండగా నకిరేకల్ మినహాయించి 18 మున్సిపాలిటీలలో పాలకవర్గం పదవీకాలం జనవరి 26 తో ముగిసింది. మున్సిపల్ చైర్మన్ స్థానంలో ప్రత్యేక అధికారి పాలనకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్ ల స్థానంలో అదనపు కలెక్టర్లు ప్రత్యేక అధికారిగా వ్యవహరించనున్నారు. తిరిగి మున్సిపల్ ఎన్నికలు జరిగేంతవరకు సహాయ కలెక్టర్లకు అదనపు బాధ్యతగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

నల్లగొండ జిల్లాలో నల్లగొండ, మిర్యాలగూడ, చండూరు, చిట్యాల, దేవరకొండ, నాగార్జునసాగర్, హాలియా మున్సిపాలిటీ సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, కోదాడ ,హుజూర్ నగర్ నేరేడుచర్ల ,తిరుమలగిరి మున్సిపాలిటీ లు ఉన్నాయి. భువనగిరి యాదాద్రి జిల్లాలో యాదగిరిగుట్ట, భువనగిరి చౌటుప్పల్, పోచంపల్లి, మోత్కూర్, ఆలేరు, తిరుమలగిరి మున్సిపాలిటీ లు ఉన్నాయి.

పద్మశాలి సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పట్టణ పద్మశాలి సంఘం 2025 నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సంఘం సభ్యులు సంఘటితమై ఒకరికొకరు సహకరించుకుంటూ ముందుకు సాగాలన్నారు. సంఘం స్వప్ర యోజనాలను కాపాడుకుంటూ సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, ప్రధాన కార్యదర్శి కైరంకొండ నాగభూషణ్, కొండా లక్ష్మణ్ బాపూజీ ట్రస్ట్ చైర్మన్ సంగిశెట్టి సుదర్శన్, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్, టెర్రి కాటన్ సొసైటీ అధ్యక్షులు జెల్ల వెంకటేష్, వనం విట్టల్, సంఘం సహాయ కార్యదర్శి పెండెం లక్ష్మీనారాయణ, నాయకులు కైరంకొండ నందు, గంజి చంద్రయ్య, బూరుగు వెంకటేష్, యువజన నాయకులు రాపోలు రాజశేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫామ్స్ బహూకరణ

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

మండలంలోని కూరెళ్ళ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మండలకేంద్రానికి చెందిన వ్యాపారవేత తొర్ర విష్ణు రూ.5000 విలువైన స్పెషల్వి వస్తువులను సోమవారం అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలకు ఆకర్షితులై గ్రామ ప్రత్యేక అధికారి సంతోష్‌కుమార్, కూరెళ్ళ ఉప్పలయ్య, ఉప్పల మచ్చగిరి, గడ్డం అశోక్‌లు రూ.5వేలు నగదు విద్యార్థులకు బహుమతిని అందజేశారు.



ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కట్ట రమేష్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకరించిన వారందరికీ పాఠశాల ఉపాధ్యాయల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య, ఏపీసీ చైర్మెన్లు రాములమ్మ భారతమ్మ, హైస్కూల్ హెచ్‌ఎం దామోదర్, ఉపాధ్యాయులు మౌనిక, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ పురుషుల జిల్లా కబడ్డీ సెలక్షన్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

ఈనెల 30 వ తేది గురువారం ఉదయం 10 గంటలకు వలిగొండ మండలంలోని (ఎం) తుర్కపల్లి గ్రామంలో యాదాద్రి భువనగిరి జిల్లా కబడి అసోసియేషన్ ఉపాధ్యక్షులు బుర్ర మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతున్నదని కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో పాల్గొనున్న క్రీడాకారులు బరువు 85 కిలోల లోపు వారై ఉండాలని, ఆధార్ కార్డుతో రావాలని కోరారు. సెలక్షన్స్ అయిన క్రీడాకారులు ఫిబ్రవరి 4 నుండి 7 వరకు అదిలాబాదు జిల్లాలోని డైట్ కళాశాల క్రీడా మైదానంలో జరుగు రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొంటారని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ యాదవ్, 9912765695 సెల్ నెంబర్ కు సంప్రదించలని కోరారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామ పరిధిలో కొత్తగా పట్టాదార్ పాసు పుస్తకాలు పొందిన రైతులు, రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని, ఏఈఓ సీహెచ్ శివకుమార్ సోమవారం ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తు చేసుకున్న రైతులు మాత్రమే ప్రభుత్వం అమలుచేయనున్న రైతుభరోసాకు అర్హులవుతారన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా ఎలక్ట్రిషీయన్స్ డే

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో ఎలక్ట్రిషన్ డేని ప్రయివేట్ ఎలక్ట్రిషీయన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భువనగిరి పట్టణంలో ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు ఇట్టబోయిన శివశంకర్, గౌరవ అధ్యక్షులు తాడూరి మల్లేష్, అధ్యక్షులు కారుపోతుల కొండల్, ప్రధానకార్యదర్శి నారి



కడపనర్సింగరావు, కోశాధికారులు దాకూరి దేవేందర్, ఉపాధ్యక్షులు దేశ నాయక్, ఎంగిపాండు, సహాయ కార్యదర్శులు చింతల కిషోర్, ఎండి ఆజామ్, కార్యవర్గ సభ్యులు బైరు సుధాకర్, బూఖ్య సుధాకర్, నాయకులు ఎండి వసీమ్, వహీద్‌షామ్, కొండల్ మహేష్, చందు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు తోటకూరి నరసింహ వాటర్‌మెన్ మృతి చెందిన సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది విచారం వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి గ్రామ పంచాయితీ తరపున పంచాయతీ కార్యదర్శి యాదగిరి, గ్రామ పంచాయతీ సిబ్బంది యునియన్ మండల అధ్యక్షులు బొలిపెల్లి స్వామి మాట్లాడుతూ నరసింహ కుటుంబాన్ని పరామర్శించడంతో రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగాదేవి గణేష్, ఉడుత శ్రీశైలం, మెడబోయిన మల్లియ్యా, జంగిటి గోపాల్ , ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్ పాల్గొన్నారు.



అంజనేయులు కుటుంబానికి 'కృష్ణవేణి' యాజమాన్యం ఆర్థికసాయం

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన కాలేరు ఆంజనేయులు స్థానిక కృష్ణవేణి హైస్కూల్‌లో కొన్నేండ్లుగా అటెండర్‌గా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆంజనేయులుకు వృద్ధాప్యంలో ఉన్న తల్లికి చేయూత నివ్వడానికి పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు సమకూర్చిన రూ.80 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బి.యాదగిరి, డైరెక్టర్లు జెల్ల వెంకటేశం, ఊట్కూరి నర్సింహ, జేవీఎస్ మణి, ఎమ్ డి అజీమోద్దీన్, గ్రామపెద్దలు బట్టె కృష్ణమూర్తి, సాల్వేరు అశోక్, గోదాసు పృధ్వీరాజ్, ఆముద లక్ష్మణ్, బూరుగు వెంకటేష్, సాల్వేరు లింగం, జాడ సంతోష్, అక్కేనపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

రైతన్న కదలిరా..

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్

నవతెలంగాణ-బొమ్మలరామారం

నేడు జరగబోయే రైతు మహాధర్నకు రైతన్న కదలి రావాలని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు పోలగాని వెంకటేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ గూదె బాలనర్సయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. నల్లగొండ గడియారం సెంటర్‌లో నిర్వహించనున్న రైతు మహాధర్నకు రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలనికోరారు. ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మెన్ కుషంగల సత్య నారాయణ, తిరుమలగిరి మాజీ సర్పంచ్ నునావత్ అశోక్, మాజీ ఉపసర్పంచ్ భరత్, శేఖర్ నాయక్, మండల ఉపాధ్యక్షులు ధరావత్ స్వామి, సుధాకర్‌నాయక్, బండి మహేష్‌గౌడ్, గణేష్ లాలొసింగ్, సాగర్‌నాయక్ పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్: నేడు రైతు మహా ధర్నా నల్లగొండలో జరుగుతుందని చౌటుప్పల్ పీఏసీఎస్ చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. ధర్నా కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు హాజరవుతున్నారని తెలిపారు. నేడు ఉదయం చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో కేటీఆర్ జిల్లా మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డికు మనమందరం 8:30 గంటలకు చేరుకుని స్వాగతం పలికి నల్లగొండకు, చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండలంలోని రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లి ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.



బొమ్మలరామారంలో..

మోత్కూర్ : రాష్ట్రములో వ్యవసాయానికి అనుసంధానంగా ఎన్నో కుటుంబాలకు ఆసరవుతున్న పాడి పరిశ్రమను నాశనంచేసి తెలంగాణ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నడుపుతున్న హెరిటేజ్‌ని కాపాడడంకోసం జరిగే కుట్రలో భాగమే నేడు మదర్‌డెయిరీ ఆస్తులను అమ్మడం అని, నేడు నల్లగొండ జిల్లాకేంద్రంలోని గడియారం సెంటర్‌లో నిర్వహించనున్న రైతుమహాధర్నాను విజయవంతం చేయాలని మదర్‌డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మినరసింహరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మోత్కూర్ అయన విలేకర్లతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పొన్నేబోయిన రమేష్. మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కొణతం యాకుబ్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు జంగ శ్రీను, రైతుబంధు మాజీ అధ్యక్షులు కొండ సోంమల్లు. జిల్లానాయకులు మర్రిఅనిల్, మున్సిపాలిటీ కార్యదర్శి గజ్జిమల్లేష్, విద్యా సాగర్, గనగాని రాజేష్, మెరుగు యాదగిరి, చేతరాశి వెంకన్న, నేర్లకంటి మచ్చగిరి. దాసరి నరేష్ పాల్గొన్నారు.

ప్రతి నిరుపేద కుటుంబానికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తా

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నియోజకవర్గంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని, రాష్ట్ర ప్రభుత్వ విప్పు , ఆలేరు శాసనసభ్యులు, బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు నియోజకవర్గకేంద్రంలో సోమవారం నియోజకవర్గంలోని ఆలేరు, యాదగిరిగుట్ట, మోటకొండూరు, ఆత్మకూరు ,గుండాల, రాజపేట, తుర్కపల్లి, బొమ్మలరామారం మండలాలకు చెందిన కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో గత ప్రభుత్వం చేసిన తప్పులు, అప్పులను సరిజేసుకుంటూ, అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు. కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు, రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామని వివరించారు. గతేడాది కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, ఇస్తా మన్నారు. గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి రూ.12 వేల చొప్పున ప్రభుత్వం అందజేస్తుందన్నారు. మొదటి దశలో సొంత స్థలం కలిగి, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు రూ.5 లక్షలతో కట్టిస్తామని పేర్కొన్నారు. నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలోఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి, ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామని అక్కడున్న ప్రజల హామీ ఇచ్చారు. జనవరి 26కు కొంతమందికి మిగతా లబ్దిదారులను గుర్తిస్తామని, ఎలక్షన్‌లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని రూ.22,000 కోట్లతో చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ



అందిస్తున్నామని, మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెలా రూ. 300 కోట్లు కడుతున్నామన్నారు. గ్యాస్ సిలిండర్లు రూ.500కే ఇస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సోనియాగాంధీ , రాహుల్‌గాంధీ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంజిరెడ్డి, కాంగ్రెస్ మండల ,పట్టణ అధ్యక్షులు కే వెంకటేశ్వరరాజు, ఎంపి ఎజాజ్, నార్మల్ డైరెక్టర్ భక్తుల నరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నియోజకవర్గం లోని 8 మండలాలకు చెందిన అధికారులు, కాంగ్రెస్ పార్టీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాఎగరాలి

నవతెలంగాణ-మోత్కూర్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోత్కూర్ మున్సిపల్‌మెయిన్‌రోడ్డుపై ఆగమేఘాల మీద డివైడర్లు కట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో పాలకవర్గం పదవీకాలం ముగియడంతో పాలకవర్గాన్ని సన్మానించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నేటి వరకు మున్సిపల్ పాలకవర్గం పూర్తి సహకారం అందించారని, అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మోత్కూరు లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని, దానికి అందరూ సహకరించాలని కోరారు. బికేరువాగుపై నూతన బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని, దానికోసం మంత్రి కోమటిరెడ్డివెంకట్‌రెడ్డికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, కస్తూర్బా పాఠశాల ఎదురుగా స్థలం ప్రైవేటు వాళ్ళ చేతిలోకి వెళ్లకుండా చూస్తానని, మోత్కూరుకు 30 పడకల ఆసుపత్రి, బస్ డిపో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల తీసుకురావడానికి కృషి చేస్తున్నానని



తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానించి కండువా కప్పారు. వారి వెంట సింగిల్‌విండో చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ చైర్మెన్ గుర్రం కవిత, వైస్‌చైర్మెన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు ఉన్నారు.